18వ వసంతంలోకి

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 25 డిసెంబర్ 2024 పేజీలు 9

# మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్, డి. పోచంపల్లి, బహదూర్ పల్లి, బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల లబ్ధిదారులతో మౌళిక వసతుల కల్పనపై మంగళవారం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పెట్ బషీరాబాద్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ హౌసింగ్ బోర్డ్, విద్యుత్ శాఖ, జిహెచ్ఎంసితో పాటు పలు విభాగాల అధికారులతో పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... మిగతా 3లో

## 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు
# సర్వం సిద్ధం

▶▶ సొసైటీ గౌరవ కార్యదర్శి బి. సురేందర్‌రెడ్డి ▶▶ వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల–సొసైటీ సమన్వయంతో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో సకల సౌకర్యాల కల్పనకు శ్రీకారం ▶▶ 24గంటలపాటు సందర్శకుల–స్టాల్ హోల్డర్లకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య నిపుణులచే వైద్య సేవలు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లిలోని ఏగ్జి బిషన్ గ్రౌండ్‌లో ప్రతి ఏటా జరిగే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో భాగంగానే 2024 సంవత్సరం జనవరి ఒకటవ తేది నుంచి ఫిబ్రవరి,16వ తేదివరకు జరిగే 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు గ్రౌండ్‌లో మిగతా 3లో



బి. సురేందర్‌రెడ్డి, గౌరవ కార్యదర్శి,ఎగ్జిబిషన్ సొసైటీ

## నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాదు మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి) :గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నగర ప్రజలకు క్రిస్మస్ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ పండుగ విశ్వ ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక అని పేర్కొన్నారు. మిగతా 3లో




మంగళవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ కె. యాదవ రెడ్డి రచించిన "నట్స్, బోల్ట్స్ - వార్ అండ్ పీస్" పుస్తకాన్ని విడుదల చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

# జలమండలి భూమి కబ్జా కాలేదు

## జలమండలి అధికారుల వెల్లడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి ):రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం అత్తాపూర్ గ్రామంలో జలమండలికి చెందిన భూమి కబ్జాకు గురవుతున్నాయని ఇటీవల పలు పత్రికలు, మాధ్యమాల్లో వార్తలు వచ్చాయి. గౌరవనీయులైన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. జలమండలి అధికారులు వెంటనే స్థానిక పోలీసులు, ఇతర అధికారులతో కలిసి వాటిని అడ్డుకునేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. 2006 లో సమయంలో అప్పటి ప్రభుత్వం మురుగునీటి శుద్ధి కేంద్రాల్ని నిర్మించడానికి వివిధ సర్వే నంబర్లలో 24.20 ఎకరాల భూమిని జలమండలికి కేటాయించింది.

అత్తాపూర్ ప్రాంతంలోని భూమిలో జలమండలి 23, 51 ఎంఎల్డీల సామర్థ్యం కలిగిన రెండు ఎస్టీపీలను నిర్మించింది. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీటిని అవి శుద్ధి చేస్తున్నాయి. అయితే.. పట్టణీకరణ వల్ల కాలనీల సంఖ్య పెరిగడంతో మురుగు ఉత్పత్తి సైతం అందుకు అనుగుణంగా పెరిగింది. దీంతో ఆ నీటిని సైతం శుద్ధి చేసేందుకు వీలుగా.. మరో 2 కొత్త ఎస్టీపీలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించి, %+.ూ. వీం. చీశీ. 669, హీూఖఱ ఱఖ్వఎ%. 22.09.2021 ద్వారా ఆదేశాలు జారీ చేసింది. అందులో భాగంగా 64, 40 ఎంఎల్డీల సామర్థ్యం కలిగిన మరో 2 కొత్త ఎస్టీపీలను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఇవి నిర్మాణ చివరి దశలో ఉన్నాయి.

ఈ ఎస్టీపీల నిర్మాణ సమయంలో కొంత మంది స్థానికులు జలమంలి భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నించారు. కానీ అధికారులు అప్రమత్తమై పోలీసులు, హైడ్రా, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి సర్వే నిర్వహించి సరిహద్దుల్ని ఏర్పాటు చేయించారు. ఈ భూమి మొత్తానికి కాంపౌండ్ వాల్ కూడా నిర్మించారు. కాబట్టి జలమండలికి సంబంధించిన భూమి కబ్జా కాలేదని అధికారులు స్పష్టం చేశారు.

## రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్న సమయంలో రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించి, గిర్ధవార్లను బెదిరిస్తూ దాడులకు పాల్పడిన వ్యక్తులపై జవహర్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ ఎస్ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం...కాప్ర మండలం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 645లో రాపనోళ్ల రాజు వడ్డెర శ్రీను 100 గజాల్లో రాత్రికిరాత్రే అక్రమ నిర్మాణాన్ని చేపట్టారు. మిగతా 3లో

# రోడ్డు, డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి : భిక్షపతి యాదవ్





నిజాంపేట్ మేజర్ న్యూస్ :రోడ్డు, డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని బిక్షపతి యాదవ్ అధికారులను కోరారు. మంగళవారం నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేటలోని వివిధ కాలనీలలోని రోడ్లు, డ్రైనేజీకి సంబంధించిన వాటిని బిజెపి నాయకులు పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుతం నిజాంపేట్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీకి సంబంధించిన పరిస్థితులను చూస్తే ఇక్కడ పాలకమండలి, కమిషనర్ ఉన్నారా లేదా కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్లకు కక్కుర్తి పడి రోడ్లు ఏ విధంగా ఉన్నాయో వారికి కనిపించడం లేదా అని అన్నారు. ప్రజలు ఓట్లేసి గెలిపించిన ఇక్కడి స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు ప్రజల పడుతున్న ఇబ్బందులను ఎలాగో పట్టించుకోరు కనీసం ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ శానిటేషన్ అధికారులైన ప్రజలు పడుతున్న బాధలను గుర్తించి పనిచేయడం లేదని వాపోయారు. రోడ్లను వివిధ పనుల నిమిత్తం ఎక్కడపడితే అక్కడ తవ్వి తిరిగి రీస్టోర్ చేయకపోవడం ద్వారా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాత గ్రామ పంచాయతీ ఆఫీస్ నుండి హనుమాన్ టెంపుల్ వరకు కమర్షియల్ షాప్ల రోడ్డును ఆక్రమించడం ద్వారా సంబంధిత షాప్ కు వచ్చిన వినియోగదారులు రోడ్డుపైనే పార్కింగ్ వలన విపరీతమైన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుందని అన్నారు. గతంలోని మున్సిపల్ కమిషనర్ కు, టౌన్ ప్లానింగ్ ఏసిపి జ్యోత్స్న లకు వినతి పత్రం సమర్పించినప్పటికీ ఇప్పటివరకు వాటిపైన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చూస్తే ఇక్కడున్న ప్రజాప్రతినిధులతో పాటుగా నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూడా అక్రమార్కులకే వంతు పాడుతున్నట్లుగా ఉండడం సిగ్గు చేటని అన్నారు. ప్రజలు రాజకీయ చైతన్యంతో మీరు ఎన్నుకున్న స్థానిక కార్పొరేటర్ లను నిలదీయాలని పిలుపునిచ్చారు.

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి





కాప్రా,మేజర్ న్యూస్..చర్లపల్లి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ,చర్లపల్లి లోని శ్రీ విఘ్నేశ్వర డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు అధ్వర్యంలో జరిగిన వేడుకలలో హజరైనారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి,పాస్టర్ పాల్ ,ఎస్ రాజుగౌడ్,ముత్యాలు,నాయకులు మైపాల్ రెడ్డి,బిక్షపతి,సుధాకర్,వెంకట్ రెడ్డి,నజీర్,కృష్ణ,అరుణ,మున్ని తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి మల్లికార్జున్ గౌడ్‌కు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ ఘనంగా నివాళులు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : దివంగత మాజీ కేంద్ర మంత్రి మల్లికార్జున్ గౌడ్ 22 వ వర్ధంతి సందర్భంగా పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ మంగళవారం నల్లగండ్ల లోని మల్లికార్జున్ గౌడ్ ఘాట్ వద్ద ఆయన భార్య భాగ్యలక్ష్మి ,ఆయన బాల్య మిత్రుడు బి ఎన్ చారి,కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ మల్లికార్జున్ గౌడ్ పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయమని , ఆరుసార్లు లోక్‌సభ సభ్యుడిగా పనిచేశాడు అని. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున 5వ లోక్‌సభ, 6వ లోక్‌సభ, 7వ లోక్‌సభ, 9వ లోక్‌సభ, 10వ లోక్‌సభ, 11వ లోక్‌సభలలో పార్లమెంట్ సభ్యుడిగా ప్రాతినిధ్యం వహించారన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి నాలుగు సార్లు, మెదక్ లోక్‌సభ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎన్నికయ్యాడు. రైల్వేలు, విద్య, సాంఘిక సంక్షేమం, సమాచార - ప్రసార, రక్షణశాఖలకు కేంద్ర మంత్రి, కేంద్ర రాష్ట్ర మంత్రి హోదాలో భారత కేంద్ర ప్రభుత్వంలో పనిచేశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు,చింతకింది రవీందర్ గౌడ్, నరేందర్ గౌడ్,విష్ణు వర్ధన్ రెడ్డి, పాండు గౌడ్, రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న గిదేంది.. సీఎంఆర్ స్కూల్లో కబ్జా సంగతేంది?






కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : సర్వే నెంబర్ 166,167, సూరారం కుత్బుల్లాపూర్ మండలంలో సీఎంఆర్ స్కూల్ ఆవరణంలో 1.03 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని, చిన్న చిన్న నిర్మాణాలు, బస్సు పార్కింగ్ ప్లే ఏరియా కోసం వాడుకుంటున్న బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కుత్బుల్లాపూర్ డిప్యూటీ ఎమ్మార్వో కి పూర్తి ఆధారంతో మంగళవారం ఆకుల సతీష్ ఫిర్యాదు చేయడ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ టీఆర్ఎస్ ఎమ్మెల్యే సీహెచ్ మల్లారెడ్డికి సంబంధించిన సిఎంఆర్ సిబిఎస్ స్కూల్ గ్రౌండ్ షెడ్ల నిర్మాణం, ప్లే గ్రౌండ్ నందు సర్వేనెంబర్ 166,168 సంబంధించిన దాదాపు ఎకరం పైచిలుకు ప్రభుత్వ భూమి 2017 కు ముందే ఆక్రమించుకొని వినియోగించుకోవడంపై అప్పటి కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో డిస్ట్రిక్ కలెక్టర్ కు లెటర్ రాస్తూ ప్రభుత్వ భూమిని అనుమతులు లేకుండా, ఆక్రమించుకొని వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నోటీసు జారీచేసిన కూడా, కబ్జా చేసుకొని బస్సులు పార్కింగ్ చేసుకోవడమే కాకుండా ప్లేగ్రౌండ్ మొత్తం తయారు చేసుకొని, స్కూల్ అవసరాల కోసం యథేచ్ఛగా వాడుకుంటున్నా.. కుత్బుల్లాపూర్ రెవెన్యూ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించుకోవడం వల్ల సర్వే నెంబర్ 166, 168 ప్రభుత్వ భూమి తన సొంత ఆస్తి లాగా వాడుకోవడమే కాకుండా ప్రజలు ఎవరు కూడా దాదాపు ఎకరం ప్రభుత్వ భూమిని వినియోగించుకోవడానికి అవకాశం లేకుండా ఉన్నదని తెలిపారు. ఈ విధంగా ఎకరం ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుని తన యొక్క సీఎంఆర్ స్కూల్ అవసరాలకు ఎలాంటి రెవెన్యూ అనుమతులు లేకుండా వినియోగించుకోవడంపై తక్షణమే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకొని, అక్రమంగా వినియోగించుకుంటున్న సీఎంఆర్ విద్యా సంస్థల అధినేత టిఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై ల్యాండ్ గ్రాబ్బింగ్ ఆక్ట్ 1982 కింద క్రిమినల్ కేసు నమోదు చేయాలని, ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకొని బోర్డు పెట్టడమే కాకుండా ప్రభుత్వ స్థలానికి చుట్టూ ఫెన్సింగ్ వేసి పరిరక్షించడి అని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్, చందు, శ్రీనివాస్ గౌడ్, అరుణ్ రావు తదితరుల పాల్గొన్నారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్‌లో విద్యుత్ సరఫరా సేవలను అందిస్తున్న మహ్మద్ మజీదుల్లా ఖాన్,జి. శ్రీనివాస్‌రెడ్డిలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో గత చాలా ఏళ్లుగా విద్యుత్ సరఫరాను అందించే బాధ్యతలను సొసైటీ తరపున ఎలక్ట్రికల్ విభాగం అధిపతి మహ్మద్ మజీదుల్లా ఖాన్,అసిస్టెంట్ ఎలక్ట్రికల్ విభాగం అధిపతి జి. శ్రీనివాస్‌రెడ్డిలు సమన్వయంతో పారిశ్రామిక ప్రదర్శనలో విద్యుత్ సరఫరాకు ఏలాంటి అంతరాయం లేకుండా తమవంతు విధులు నిర్వహించే బాధ్యతలను సొసైటీవారు అప్పగించారు.

## మంచి మెడికల్ కాలేజీల్లో సీట్లు పొందేందుకు లోకల్ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేయాలి : డా. డి. ద్వారకానాథ్‌రెడ్డి



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ఃలోకల్ మెరిట్‌తో తెలంగాణ రాష్ట్రంలో సీట్లు పొందేలా వైద్య విద్యార్థులకు లోకల్ మెరిట్ లిస్ట్‌ను విడుదల చేసి,రాష్ట్ర వైద్య విద్యార్థులను ఆదుకోవాలని కాళోజీ వైద్య విశ్వవిద్యాలయం పాలక మండలికి, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఐ.ఎం.ఏ. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. దువ్వూరు ద్వారకానాథ్‌రెడ్డి ఓ ప్రకటనలో కోరారు. దేశ వ్యాప్తంగా నీట పి.జి. కౌన్సిలింగ 2024-25కి సంబంధించి ఆల్ ఇండియా కోటాలో రెండు రౌండ్లు పూర్తి అయ్యావని,మెరిట్ లిస్ట్ లేనందున తెలంగాణ రాష్ట్ర వైద్య విద్యార్థులు కనీసం రాష్ట్రంలోని మంచి కాలేజీల్లో సీట్లు పొందలేకపోతున్నారని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. త్వరలోనే నీట్ పి.జి. కౌన్సిలింగ్‌కు సంబంధించి, ఆల్ ఇండియా కోటాలో 3వ రౌండ్ ప్రక్రియను డిసెంబర్,27వ తేదిన దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నందున, కాళోజీ వైద్య విశ్వ విద్యాలయం,రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యానికిగల కారణాలను పునరాలోచించి రాష్ట్ర వైద్య విద్యార్థులకు ఉపయోగపేవిధఃగా లోకల్ మెరిట్ లిస్ట్‌ను విడుదలచేసి,ఆదుకోవాలని ఆయన కోరారు.

## టి.పి.సి.సి. అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ చేపట్టిన నిరసన ర్యాలీలో పాల్గొన్న పాత బస్తీ కాంగ్రెస్ పార్టీ నేత కె.వేంకటేష్




అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ఃభారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ పై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం టి.పి.సి.సి. అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యలో ట్యాంక్‌బాండ్‌లోని అంబేద్కర్ విగ్రహంనుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌వరకు నిర్వహించిన నిరసన ప్రదర్శనలో పాతబస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కె. వేంకటేష్ తదితరులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

### ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం : ఎమెల్సీ శంభీపూర్ రాజు




దుండిగల్ మేజర్ న్యూస్ : కాలనీ ప్రజలు ఎదు ర్కొంటున్న ప్రజా సమస్యల శాశ్వత పరి ష్కారా నికి అహర్ని శలు కృషి చేస్తానని ఎమెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా వివిధ శుభకార్యాలు హాజరు కావాలని వివిధ ప్రాంతాలకు చెందిన పలువురు పలు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

**మొదటిపేజీ తరువాయి...** ఈ పండుగ యేసు క్రీస్తు పుట్టిన రోజు సందర్భంగా జరుపుకుంటామని, ప్రజలందరూ ఆనందం, శాంతి, సుఖశాంతులతో నిండిన జీవనాన్ని గడపాలని మేయర్ ఆకాంక్షించారు. క్రిస్మస్ సమాజంలో సామరస్యాన్ని, సహనాన్ని, సేవా స్ఫూర్తిని మరింత పెంపొందించాలనీ ఆమె కోరారు.నగరంలో క్రీస్ మాస్ వేడుకలు ఘనంగా ఆనందోత్సవాల తో జరుపుకునేందుకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు మేయర్ తెలిపారు.

## ఘనంగా నారాయణ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు



కాప్రా,మేజర్ న్యూస్ : ఈసీఐఎల్ నారాయణ పాఠశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ మంజు భార్గవి అధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజిఎం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవులు క్రిస్మస్ పండుగను అనందంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ చాంప్స్ కో-ఆర్డినేటర్స్,ఈ-కిడ్స్ కోఆర్డినేటర్ ,విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనపై సమీక్ష సమావేశం



**మొదటిపేజీ తరువాయి...** నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చి, వారు ఆత్మగౌరవంతో బ్రతకాలనే ఆలోచనతో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ విశాలవంతమైన గదులతో కూడిన ఇండ్లను నిర్మించి ఇచ్చారన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల లబ్ధిదారులకు త్రాగునీటి వసతి, విద్యుత్ సదుపాయం, రోడ్లతోపాటు ఇతర మౌలిక వసతుల పనులను వెంటనే పూర్తి చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు సంతోషంగా వారికి కేటాయించిన ఇళ్లలో నివాసం ఉండేటట్లు చూడాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఇప్పటికే బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని, రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని అన్ని ప్రాంతాలకు చేరుకునేలా రవాణా సౌకర్యాన్ని కల్పించడంతోపాటు మౌలిక వసతులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ ఎల్లకంటి శ్రీను, నల్తూరి కృష్ణ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, హౌసింగ్ బోర్డ్ ఇంజనీరింగ్ ఈఈ పీవీ. రవీందర్, డిఈలు మారుతి, నరసయ్య, విద్యుత్ శాఖ డిఈఈ సత్తెమ్మ, ఏఈ సిహెచ్. రమేష్, జిహెచ్ఎంసి ఈఈ లక్ష్మీ గణేష్, డిఈ పాపమ్మ, దుండిగల్ ఏఈ సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనకు సర్వం సిద్ధం



**మొదటిపేజీ తరువాయి...** ఏగ్జిబిషన్ సోసైటీ తరపున, వివిధ ప్రభుత్వ శాఖల అధికా రుల సహకారంతో సర్వం సిద్ధం చేస్తున్నట్లు ఏగ్జిబిషన్ సోసైటీ గౌరవ కార్యదర్శి బి. సురేందర్‌రెడ్డి తెలిపారు. ఏగ్జిబి షన్ గ్రౌండ్‌లో చేపడుతున్న ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి వివరాలను సోసైటీ మీడియా కన్వీనర్ ద్వారా ఆయన "మేజర్‌న్యూస్"కు వెల్లడించారు. 46 రోజుల పాటు ఈ ప్రాంగణం ఓ పండుగ వాతావరణాన్ని తలపించేలా దర్శనం ఇస్తుందని,సందర్శకులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు, సకల సౌకర్యాలతో విశాలమైన రోడ్లు, శానిటేషన్,నాలుగు అంచెల భద్రత వ్యవస్తను ఏర్పాటు చేయడం జరిగిందని సోసైటీ గౌరవ కార్యదర్శి బి. సురేందర్‌రెడ్డి తెలిపారు. ప్రధానంగా తమ సోసైటీ తరపున శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించడం జరిగిందని,ప్రదర్శన ప్రాంగణంలో సందర్శకుల సౌకర్యార్థం అత్యుత్తమ సౌకర్యాలను కల్పించడం జరిగిందని, ప్రధానంగా మహిళలకు ప్రత్యేక టాయిలెట్లు, పురుషులకుకూడ వేర్వేరుగా టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఏగ్జిబిషన్ నిర్వహణకు ప్రధానంగా ఆర్. అండ్ బి.శాఖ,లా అండ్ పోలీస్,ట్రాఫిక్,సెక్యూరిటీ వింగ్,బల్దియాలోని విభిన్న విభాగాలు, ఫైర్ డిపార్టుమెంట్,విద్యుత్ శాఖ,హెల్త్ అండ్ మెడికల్ శాఖ,జలమండలి,రెవెన్యూ విభాగంవంటి ప్రభుత్వ శాఖల అధికారుల సహకారంతో ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈసారి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో అమూజ్‌మెంట్ రైట్స్ (రంగులరాట్నం) ప్రత్యేకతను చాటుకునేలా నిర్వాహకులు అన్ని హంగులతో విభిన్న రంగుల హరివిల్లును ప్రదర్శించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం సందర్శకులను ఎంతో ఆహ్లాద పరిచేందుకు,వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఎంతో ఆకట్టుకుంటాయని,ప్రధానంగా కూచిపూడి,భరతనాట్యం,కవి సమ్మేళనం, ముషాయిరావంటి కార్యక్రమాలను ప్రదర్శన ప్రాంగణంతోపాటు వివిధ ప్రాంతాల్లోకూడ సాంస్కృతిక కళాత్మక ప్రదర్శనలు ప్రతి రోజు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. విద్యార్థులను మరింత ప్రొత్సహించి, వారి నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు అత్యుత్తమ పోటీలను ప్రతి శనివారం, ఆదివారం రోజుల్లో విద్యార్థులకు, మహిళలకు వివిధ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నాంపల్లి ఏగ్జిబిషన్ అంటేనే నగరంతోపాటు రాష్ట్రంనుంచేగాక దేశంలోని విభిన్న రాష్ట్రాలనుంచికూడ ఇక్కడి ఏగ్జిబిషన్‌కు ఎంతో ఆనందోత్సవంతో కుటుంబ సమేతంగా వచ్చి తిలకించడం అనవాయితీగా వస్తుంది. ఏగ్జిబిషన్ సోసైటీవారుసైతం ఏగ్జిబిషన్‌ను తిలకించేందుకు విచ్చేసే సందర్శకులకు ఏలాంటి అసౌకర్యం, నిరాశ కలుగకుండా ఉండేందుకు అన్ని సౌకర్యాలతోపాటు ఆహ్లాదాన్ని, వినోదాన్ని, ఆనందాన్ని అందిచేందుకుగాను ,భారతీయ సంస్కృతి సాంప్రదాయాల సంగీత నృత్య ప్రదర్శనకూడ ఏర్పాటు చేస్తున్నారు. జనవరి,7వ తేదిన కేవలం మహిళల కోసమే ప్రత్యేక ఏగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నామని, ఆరోజు కేవలం మహిళలకే ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో తగిన ప్రవేశం ఉటుందని,ఈ సందర్భంగా విచ్చేసిన మహిళా సందర్శకులకు మరింత వినోదాన్ని అందించేందుకుగాను ప్రత్యేకంగా ఆర్కెస్ట్రాతోపాటు పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలనుకూడ ఏర్పాటు చేస్తున్నారు. ఈసారి ఏగ్జిబిషన్ సోసైటీ ప్రత్యేకంగా అటు సందర్శకులకు, ఇటు స్టాల్ నిర్వాహకులకు 24 గంటలపాటు ప్రత్యేకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను




అందుబాటులో ఉంచుకున్నట్లు గౌరవ కార్యదర్శి బి. సురేందర్‌రెడ్డి తెలిపారు. ఈ ఆరోగ్య కేంద్రంలో యశోద కార్పొరేట్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు,ఏగ్జిబిషన్ సోసైటీకి చెందిన వైద్య నిపుణుల పర్యవేక్షణలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఏగ్జిబిషన్ సోసైటీకి చెందిన సభ్యులు,ఆరోగ్య విభాగంకు చెందిన డా. రాజేందర్,డా. సంజీవ్‌కుమార్,డా. శ్రీనివాస్,డా. మల్లేశ్వరి,డా. మురళిమోహన్,డా. సూర్యకుమార్ భౌగికర్‌తోపాటు యశోద కార్పొరేట్ ఆసుపత్రికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులుకూడా నిరంతరం ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందిస్తారన్నారు. 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను జనవరి ఒకటవ తేదిన సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి లాంఛనంగా ప్రారంభిస్తారని,ఈ కార్యక్రమానికి సోసైటీ అధ్యక్షులు,రాష్ట్ర ఐ.టి.,పరిశ్రమల,వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు సారధ్యంలో ప్రదర్శనను కనివిని ఏరుగని రీతిలో భారీ ఏత్తున నిర్వహించేందుకు ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు ఏగ్జిబిషన్ సోసైటీ గౌరవ కార్యదర్శి బి. సురేందర్‌రెడ్డి తెలిపారు. 46 రోజులపాటు కొనసాగే తమ ఏగ్జిబిషన్‌కు ఏప్పటి మాదిరిగానే సందర్శకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు,స్టాళ్ళ నిర్వాహకులు,స్వచ్ఛంధ సంస్థలు పూర్తి సహకారం అందజేయాలని,ఏగ్జిబిషన్ సోసైటీ నిర్వహించే ఈ ప్రదర్శన కేవలం పేద,మధ్య తరగతికి చెందిన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు నిర్వహిస్తున్నామని, దీన్ని వ్యాపారంగా మార్చడంలేదని, సోసైటీలోని వివిధ విభాగాల వారుసైతం సేవాభావంతో సోసైటీ తరపున తమవంతు సహకారం అందిస్తున్నారని ఏగ్జిబిషన్ సోసైటీ గౌరవ కార్యదర్శి బి. సురేందర్‌రెడ్డి వివరించారు..

# అంబేద్కర్‌ను అవమానించడమంటే రాజ్యాంగాన్ని అవమానించినట్టే : కూన శ్రీశైలం గౌడ్






జీడిమెట్ల మేజర్ న్యూస్ :అంబేద్కర్ ను అవమానించడమంటే భారత రాజ్యాంగాన్ని అవమానించినట్టేనని, నిండు పార్లమెంటరీ సమక్షంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానించడం చాలా బాధాకరమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని తూంకుంట మందాయపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పార్లమెంటరీ సమావేశాలలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ ని అవమానించిన విధానాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేస్తూ కేంద్ర మంత్రి అమిత్ షా పై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, ఇంచార్జ్ జంగయ్య యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, భూపతి రెడ్డి, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు



**మొదటిపేజీ తరువాయి...** డెంటల్ క ళాశాల సమీపంలోని సర్వే నంబర్ 655 ప్రధాన రహదారిలో వడ్డెర వెంకటేష్ అనే వ్యక్తి 300 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి గదిని నిర్మించారు. అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే సమచారంతో కాప్ర మండల తాహసీల్దార్ టి సుచరిత ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం డిఆర్ఎఫ్, జవహర్‌నగర్ పోలీసులు, మున్సిపల్ సిబ్బందితో కలిసి రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి వెళారు, జేసిభి యంత్రంతో కూల్చివేయడానికి ప్రయత్నం చేస్తున్న సమయంలో రెవెన్యూ అధికారులతో కొంతమంది వాగ్వాదానికి దిగారు. అంతేకాకుండా వారి విధులను అడ్డుకున్నారు. తాహసిల్దార్ టి సుచరిత ఫిర్యాదు మేరకు రాపనోళ్ల రాజు( వడ్డెర శ్రీను), వడ్డెర వెంకటేష్ లతో పాటు మరికొంత మందిపై మంగళవారం పోలీసులు కేసు నమోదు చేశారు.

NOTICE
IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT,AT: HYDERABAD
O.S. 719 OF 2024
BETWEEN:
Gajula Venkata Bhavani and others ...Plaintiffs.
A N D
All concerned and others ...Defendants.
To All Concerned...
Take notice that the above-named Plaintiffs filed the above suit O.S.NO.719/2024, BeforeTHE HON'BLE VII ADDL. SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT: HYDERABADto Declare Them as the only Legal Heirs of Late Bellamkonda Vijay kumar.For the said propertiesAll that Semi finished flat bearing No. 202 (Constructed upto pillars and roof level only) on Second Floor of "SUBHAM RESIDENCY" admeasuring 1000 Sq., ft., (including common area) along with an undivided share of the land to an extent of 30 Sq., yds or 25.08 Sq., mtrs., out of total area of 846 Sq., yds., or 707.76 Sq., mtrs., in premises bearing Municipal Nos. 12-2-823/B/57 and 12-2-828/A/38 on Plot Nos. 29 & 38 situated at Gudimalkapur Village, Hyderabad, T.S. LAND FLAT North : 40'-00" Wide Road North : Flat No. 201. South :House on Plot No. 37& South : Flat No. 203 30'-00" Wide Road. East : Neighbor's House. East : Corridor West : Neighbor's House West : Open to Sky.All that Plot bearing No. 34 in Sy. No. 61 & 62 admeasuring 210 Sq., yds., or 175.5 Sq.,mtrs., situated at Kismathpur Village & G.P, Rajendranagar Mandal, R.R District- T.S.Bounded by: North : Plot No. 33 South : Plot No. 35 East : 25'-00" Wide Road West : Plot No. 57. Those who have any objection can appear and contest the matter before the court on 17-02-2024.
//BY ORDER OF THE COURT//
Smt. R. Deepa, ADVOCATE.
Plot No. 245/A, H. No. 10-2-369, Afzal Mansion, 1st Floor, Street No. 3, Ashwini Colony, WestMarredpally, Secunderabad-500026. Cell: 7893796385
Counsel for the Plaintiff

దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా

# బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆకారం రమేష్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గంలోని చిలుకలగూడా గాంధీ విగ్రహం మరియు పరిసర ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్యాంసుందర్ గౌడ్, మేకల సారంగపాణి, పెద్ది రవీందర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ మచ్చలేని మహా నాయకుడు, భారత రాజకీయ రంగంలో గొప్ప దేశభక్తి గల నాయకుడు అటల్ బిహారీ వాజ్పేయి అని వారు కొనియాడారు. భారతదేశాన్ని శరవేగంగా అభివృద్ధి పథంలో నడిపించిన మహానాయకుడు అని దేశం కోసం ధర్మం కోసం సిద్ధాంతాలకు కట్టుబడిన నాయకుడు వాజ్పేయి ఆశయాలను మనందరం ముందుకు తీసుకుపోవాలని శ్యాంసుందర్ గౌడ్, సారంగపాణి అన్నారు. భావితరాలకు వాజ్పేయి ఒక దిక్సూచి అని ఆయన సిద్ధాంతాలు మార్గదర్శకమని అందరూ ఆయన బాటలో నడవాలని మేకల సారంగపాణి అన్నారు. ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో రోడ్లను ఊడ్చి, చెత్తను తీసివేయడం జరిగిందని మన పరిసర ప్రాంతాలను మనము శుభ్రం చేసుకొని అందరికీ ఆదర్శంగా నిలవాలని మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కందటి నాగేశ్వర్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, రవి ప్రసాద్ గౌడ్, వెంకటేష్ గౌడ్, శ్రీశైలం గౌడ్, పోచయ్య యాదవ్, డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వర రావు, శ్రీధర్ రావు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, అనిత, ప్రభు గుప్తా, ప్రకాష గౌడ్, శారద మల్లేష్, అనూష, మంజుల, రాజేష్ నాయర్, రాజేష్ ముదిరాజ్, ఈ.ఎల్. ప్రతాప్ కుమార్, చోటా ప్రభు, మహేష్, నీలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య భద్రతకు మా వంతు కృషి చేస్తున్నాము

**సిల్వర్ జూబ్లీ వేడుకల్లో ఉస్మానియా మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థులు**

ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. తమ అభిరుచుల మేరకు మెడిసిన్ విద్య పూర్తి చేయడం ఒక తృప్తిని కల్గిస్తుంటే ప్రజల ఆరోగ్య భద్రతకు అవసరమైన చర్యల్లో భాగస్వాములు అవ్వడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తుందని ఉస్మానియా మెడికల్ కాలేజ్ పూర్వ విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మెడిసిన్ పూర్తి చేసుకొని 25 సంవత్సరాలు గడుస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఉస్మానియా మెడికల్ కలేజ్ 99 బ్యాచ్ విద్యార్థులు డిసెంబర్ 21,22 తేదీలలో సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఈ మేరకు 120కు పైగా డాక్టర్లు వేడుకల్లో పాల్గొని తమతమ అనుభవాలను పంచుకుంటు భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు చేశారు. అనంతరం ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్‌నగర్‌కు చెందిన డాక్టర్ ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ తమకు సమాజంలో గుర్తింపు తీసుకవచ్చిన దేవాలయం లాంటి ఉస్మానియా మెడికల్ కాలేజ్‌ని ఎప్పటికి మరచిపోకూడదన్న తలంపుతో నేడు కాలేజ్ ఆవరణలో సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం తామందరికి ఎంతో సంతోషాన్ని కల్గించిందని




తెలియజేస్తు నిర్లక్ష్యం వహించకుండా ఆరోగ్య సమస్యలు ఉత్పన్నం అవుతున్న ప్రారంభంలోనే డాక్టర్‌ను సంప్రదించి అవసరమైన పరిక్షలు, తగు మందులు వాడుకోవాలని డాక్టర్లు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డా. బి. ఉదయ్ కుమార్, డా.నాగలక్ష్మి , నాగసారిక, డా.రియాజ్ అహ్మద్ సాబేర్, డా. వి.నీలియ తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి ఎగ్జిబిషన్ ఏర్పాట్లపై నిర్వహించిన సమన్వయ సమావేశంలో పాల్గొన్న సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జనవరి ఒకటవ తేదినుంచి నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో ప్రారంభం అవుతున్న 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను పురస్కరించుకుని,చేపట్టవల్సిన విధులు,జాగ్రత్తలు,నిర్వహణపై ఏగ్జిబిషన్ సొసైటీ సారధ్యంలో సెంట్రల్ జోన్ డి.సి.పి. ఆకాంక్ష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమన్వయ సమావేశంలో ట్రాఫిక్ డి.సి.పి.-3 ఆర్.వేంకటేశ్వర్లు, షీ టీమ్ అండ్ భరోసా డి.సి.పి. డా.పి. లావణ్య నాయక్ జాదవ్,సెంట్రల్ జోన్ అదనపు డి.సి.పి. బి. ఆనంద్, గోషామహల్ ట్రాఫిక్ ఏ.సి.పి. ధనలక్ష్మి, భరోసా



టీమ్ ఏ.సి.పి., స్పెషల్ బ్రాంచ్ సెంట్రల్ జోన్ ఏ.సి.పి.తోపాటు బల్దియా,ఆర్. అండ్ బి.,మెట్రో రైల్,ఈ.ఎం.ఆర్.ఐ.,ఆర్టీసి, ఫుడ్ సేఫ్ట్ ,రెవెన్యూ,జల మండలి తదితర శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సొసైటీ గౌరవ కార్యదర్శి బి. సురేందర్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరి డి.మోహన్, కోశాధికారి ప్రభా శంకర్‌తోపాటు పలువురు సోసైటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సెమీ క్రిస్మస్ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ :127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలకు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమావతి, కరస్పాండెంట్ అశోక్, ఉపాధ్యాయురాళ్లు, పాఠశాల విద్యార్థులు, స్కూల్ మేనేజ్మెంట్ వారు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గురుకులాల్లోని విద్యార్థుల మరణాలపై స్పందించని రేవంత్ రెడ్డి,

**అల్లు అర్జున్ విషయాన్ని డైవర్ట్ చేస్తున్నారు : వడ్లమూరి**



హైదరాబాద్ /మేజర్ న్యూస్ :తెలంగాణ లోని గురుకుల విద్యా సంస్థల్లో విద్యార్థుల మరణాల పై, స్పందించని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ సర్కార్, అల్లు అర్జున్ విషయం పై డైవరషన్ రాజకీయాలు మానుకోవాలని,
దళిత బహుజన పార్టీ. జాతీయ అధ్యక్షులు. వడ్లమూరి కృష్ణ స్వరూప్ డిమాండ్ చేసారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ గురుకుల పాఠశాల. కాలేజీ ల్లో ఫుడ్ పా యిజన్ తో, చాలా మంది చనిపోతున్నా,రేవంత్ రెడ్డి, ఆయన మంత్రులు. ఎటువంటి చర్యలు తీసికొలేదని,వారి నిర్లక్ష్యం కారణంగా నేటి వరకు 48 దళిత బిడ్డలు ప్రాణాలు పోయినా, అసెంబ్లీ లో ప్రస్తావన చేయకపోవడం,దళితుల పట్ల, కుల వివక్షత అని విమర్శించారు. గురుకులాల్లో అనుమాస్పద మరణాలు. ఆత్మ హత్యలు జరుగుతున్నా,ప్రభుత్వం యంత్రాంగం. ఎమ్మెల్యే. మంత్రులు నోరు మెదపడం లేదన్నారు. సర్కార్ హత్యాలె అన్నారు. సంక్షేమ శాఖ అధికారులు పత్తా లేకుండా పోయారన్నారు. ఈ మరణాలు పైన జాతీయ మానవ హక్కుల కమిషన్. జాతీయ ఎస్సీ. ఎస్టీ. మహిళ కమిషన్ లు తక్షణమే తెలంగాణ లోని అన్ని గురుకులాల్లో సందర్శించి విచారణ చేయాలని దళిత విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని కృష్ణ స్వరూప్ విజ్ఞప్తి చేసారు రాష్ట్ర%ూ% లో జరుగుతున్న ఈ దారుణాలను ప్రజలకు కనిపించకుండా.. సినీ హీరో అల్లు అర్జున్ సంధ్య థియేటర్ ఘటన ను తరుచూ ప్రస్తావన చేసి ప్రజల ద్రుష్టి మలచ్చుడానికి సీఎం రేవంత్ రెడ్డి. మంత్రులు నాటకాలు ఆడుతున్నారని ఆరోపణలు చేసారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిశాలట లో చనిపోయిన రేవతి మృతురాలు కుటుంబం నకు ప్రభుత్వం ఎటువంటి ఆదుకొనే చర్యలు లేవని విమర్శ చేశారు. కనీసం మృతురాలి కుటుంబం సభ్యులను కానీ ఆసుపత్రి లో మృత్యువు తో పోరాడుతున్న బాలుడు శ్రీ తేజ ను పరామర్శించని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ లో మొసలు కన్నీరు కారుస్తున్నారని విమర్శ చేసారు. రాష్ట్రలో హైడ్రా కూల్చివేతలు రైతులు. ఆత్మ హత్యలు. దళితుల పైన దాడులు జరుగుతున్నా స్పందించకుండా కేవలం సినీ పరిశ్రమ వారిపైన రాజకీయ విమర్శ లు చేస్తూ.. ప్రజల సమస్యలు పరిస్కారం చేయకుండా.. సూపర్ సిక్స్ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి పారిపోతున్నారని కృష్ణ స్వరూప్ ధ్వజం ఎతారు. ఈ కార్యక్రమం లో నేతకాని మహర్ కుల సంఘము రాష్ట్ర అధ్యక్షులు గవ్వల. శ్రీకాంత్. %ఇదీూ% పార్టీ రాష్ట్ర నాయకులు రాంచ%ూ%దర్. నగర నాయకులు మద్దెల ప్రవీణ్ కుమార్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# శిష్య శ్రద్ధాంజలి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :సాయినృత్య డ్యాన్స్ అకాడమీ, గ్రేటర్ అట్లాంటా తెలంగాణ సొసైటీ ఆధ్వర్యంలో 'శిష్యశ్రద్ధాంజలి'సంప్రదాయ నృత్యాంజలిని నిర్వహించారు.ఈ కార్యక్రమం బిర్లా ప్లానిటోరియం భాస్కర్ ఆడిటోరియంలో నిర్వహించారు.జనార్ధన్.పి.(సంస్థ పూర్వ అధ్యక్షులు), సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు,కాంగ్రెస్‌నేత మధుయాష్కిగౌడ్ అతిథులుగా హాజరయ్యారు.

## నేడు నల్లకుంటలో అయ్యప్ప మహాపడి పూజ


**గురు స్వామి గుమ్మడి విశ్వనాథ్**



హైదరాబాద్ /మేజర్ న్యూస్ : నల్లకుంట, రత్నానగర్ లో, అయ్యప్ప మహా పడిపూజ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు 18వ పడి గుమ్మడి విశ్వనాథ్ గురు స్వామి, మంగళవారం ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారం భమవు తాయని శబరిమల మాజీ మేల్ శాంతి బ్రహ్మశ్రీ శంకరన్ నంబూద్రి, చేతుల మీదుగా,డా. ఎస్ రాజు గురు స్వామి, పర్యవేక్షణలో హరిహరా నందన్ భజన మండలి ప్రవీణ్ గురు స్వామి భజన కార్యక్రమాలతో అయ్యప్ప అభిషేకం పల్లకి సేవ పూజా కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలదారులు భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా గురుస్వామి గుమ్మడి విశ్వనాథ్ కోరారు.

# సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి







మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వివిధ డివిజన్ లలో సీఎం ఆర్ ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి) ద్వారా వైద్య చికిత్స కోసం దరఖాస్తు చేసుకున్న బాధితులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన చెక్ లను మంగళవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పంపిణీ చేశారు.తన క్యాంప్ కార్యాలయంలో గౌతంనగర్, మల్కాజిగిరి, మౌలాలి,వినాయక్ నగర్, నేరేడ్ మెట్, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివి జన్ లకు చెందిన బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్ లను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అందచేశారు. ఇందులో..గౌతంనగర్ డివిజన్ కు చెందిన వసుంధరకి రూ. 21,500,బాలనర్సింహులు కి రూ.38,000, మౌలాలి డివిజన్ కు చెందిన శంకర్ రావుకి 60,000,నేరేడ్ మేట్ డివిజన్ కు చెందిన యాదగిరికి రూ.60,000, కెయిత్ మైఖేల్ కి రూ.60,000,ప్రసన్నకి రూ.56,500, వినాయక్ నగర్ డివిజన్ కు చెందిన నర్సింహులుకి రూ.60,000,లక్ష్మమ్మకి రూ. 60,000, వీరబ్రహ్మాచారికి రూ. 60,000, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కు చెందిన సంతోష్ కుమార్ కి రూ.21,500, సంగీతకి రూ.43,500, శివరామకృష్ణకి రూ.52,500, మల్కాజిగిరి డివిజన్ కు చెందిన సాయిరామ్ కు రూ. 43,500,శశి రేఖకి రూ. 27,500, ప్రణయ్ సాగర్ కు రూ.15,500,లక్ష్మీ నరసమ్మ కి రూ. 44,000 మంజూరైనాయి.ఈ చెక్ లను పంపిణీ చేసిన అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..సీఎంఆర్ ఎఫ్ అనేది అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు మెరుగైన వైద్య చికిత్స పొందేందుకు తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక అండనిస్తుందన్నా రు. పేదలు దీనిని సద్వినియోగం చేసుకోవా లని సూచించారు. మంగళవారం ఒక్క రోజే, మల్కాజిగిరి నియోజకవర్గంలోని 9 డివిజన్ లలో పేదలకు సిఎంఆర్ ఎఫ్ కింద మంజూరై న మొత్తం రూ 9,64,000 (తొమ్మిది లక్షల అరవై నాలుగు వేలు) చెక్కులను లబ్దిదారు లకు అందజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మాజీ కార్పోరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు రావుల అంజయ్య, మేకల రాముయాద వ్, జీకే హన్మంతరావు,సయ్యద్ ఖలీల్, మండ లి చిన్నాయాదవ్, భాగ్యానంద్ రావు, మహ్మ ద్ ఉస్మాన్, బుద్ధి నర్సింగరావు, నవాబ్, మారుతీ ప్రసాద్, అజ హార్, జియా, తులసి సురేష్, బాలకృష్ణగుప్తా, ఫరీద్, శ్రీనివాస్ యాదవ్, గుత్తి రాంచందర్, సాయిముదిరాజ్, రమేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలకు ఏర్పాట్లు చేయండి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : చారిత్రాత్మక మైన మౌలాలి దర్గా ఉర్సు ఉత్సవాలు జనవరి 13వ తేది నుండి 21వ తేది వరకు నిర్వహించనున్న క్రమంలో కనీస సదుపాయా లు కల్పించాలని ఉర్సు ఉత్సవ నిర్వాహ క కమిటీ ఇన్ ఛార్జ్ సయీద్, రజాఅలీలు కోరారు. ప్రతి యేటా ఈ ఉర్సు ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారని తెలిపారు. నగర నలుమూలల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగకుండా చూడాలని కోరారు. ఇందులో భాగంగా మౌలాలి దర్గా , పాతమౌలాలి, మౌలాలి చౌరస్తాలో తాత్కాలిక లైటింగ్ ఏర్పాటు కోసం1000 విద్యుత్ దీపా లు, ఎమర్జెన్సీ ట్రాన్స్ ఫార్మర్ -1, మౌలాలి కమాన్ నుండి గుట్ట మీది వరకు రోడ్ల మరమ్మ త్తులు,మొబైల్ టాయిలెట్స్, వాటర్ ట్యాంకర్లు, మెడికల్ ఎమర్జెన్సీ టీమ్ లను ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనికి ఎమ్మెల్యే వెంటనే స్పందించి బల్దియా, హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్.ఎస్.బి, విద్యుత్తు శాఖ, డి.ఎం.హెచ్. ఓ లతో మాట్లాడారు.అన్ని శాఖ ల సిబ్బందిని అప్రమత్తం చేసి ఉర్సు ఏర్పాట్ల ను పకడ్బందీగా చేపట్టాలని ఎమ్మెల్యే, సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్ ఎస్ నాయకులు భాగ్యనంద్ రావు, ఉస్మాన్, సంతోష్ నాయుడు,నవాబ్,మారుతి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ సన్మాన్ మార్చ్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు..

▸▸ అంబేద్కర్ విగ్రహం నుంచి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ వరకు సాగిన ర్యాలీ ▸▸ అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షా పదవికి రాజీనామా చేసి, క్షమాపణ చెప్పాలి

▸▸ ప్రధాని నరేంద్ర మోడీ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి ▸▸ యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీష్ కుమార్ డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలంటూ ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం నుండి హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్ వరకు అంబేద్కర్ సన్మాన్ మార్చ్ ను మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నేతలతో కలిసి ర్యాలీగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు రోహిన్ రెడ్డి, నాయకులు జి రామన్ గౌడ్ లతో కలిసి , యూత్ కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనీష్ కుమార్ పాల్గొన్నారు. అశేషంగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి అనీష్ కుమార్ ప్లకార్డులు చేత బూని అమిత్ షా రాజీనామా చేయాలంటూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అనీష్ కుమార్ మాట్లాడుతూ.. బలహీన వర్గాల ఆరాధ్య దైవం అంబేద్కర్ ను కించపరుస్తూ హెూం మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలు సిగ్గుచేటని అన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న తను నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమన్నారు. వెంటనే తన పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై దేశం యావత్తు అట్టుడికి పోతుంటే ప్రధాని నరేంద్ర మోడీ బాధ్య తారాహితంగా తన ట్విట్లతో అంబేద్కర్ ను కించపరుస్తూ ఎదురు దాడి చేయడం దురదృష్టకరమన్నారు. అమిత్ షాను బిజెపి పార్టీ నుంచి సస్పెండ్ చేసి ప్రధాని మోడీ తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. అంబేద్కర్ ప్రవేశపెట్టిన రిజర్వేషన్లతో పదవులు అనుభవిస్తున్న అమిత్ షా, ఆయనను కించపరిచేలా మాట్లాడుతూ మనువాద బలోపేతానికి పునాదులు వేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉద్యమం మరో స్వాతంత్ర ఉద్యమంలా మారక ముందే, అంబేద్కర్ కు క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని ఆయన స్పష్టం చేశారు.

# విలువలతో కూడిన విద్యా బోధన ఎంతో ముఖ్యం : ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు





ఎల్బినగర్ మేజర్ న్యూస్ :విలువలతో కూడిన విద్య బోధన ఎంతో ముఖ్యమని ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆర్కే పురం భాష్యం పాఠశాల 14వ వార్షికోత్సవ వేడుకలు చింతలకుంట లోని పల్లవి గార్డెన్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాష్యం పాఠశాల సీఈవో చైతన్య, ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావులు హాజరై జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నేటి యువత సెల్ఫోన్, ఐప్యాడ్, కంప్యూటర్ లాంటి వాటికి వీలైనంతవరకు దూరంగా ఉండాలని అన్నారు. వాటి వల్ల విలువైన సమయాన్ని కోల్పోతారని అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటారని అన్నారు. సీఈవో చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యా విధానం విద్యార్థుల సర్వముకాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థులకు జెడ్ ఈవో అంకమ్మా రావు,ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అప్పారావు, చాంప్స్ ప్రిన్సిపాల్ అనుపమ, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా యువ కళాశాల స్పోర్ట్స్ మీట్ కార్యక్రమం

▸▸ వేడుకలకు హాజరైన ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు ▸▸ విద్యార్థుల మనో వికాసం పెంపొందేందుకు క్రీడలు ఎంతో అవసరం ▸▸ యువ కళాశాల డైరెక్టర్ నందికంటి శ్రీధర్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃయువ జూనియర్ కళాశాల వనస్థలిపురం, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌లకు చెందిన విద్యార్థులకు ఈనెల 23, 24 వ తేదీలలో సరూర్‌నగర్ స్టేడియంలో స్పోర్ట్స్ మీట్ 2024 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా అంబర్ పేట మండల్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రసిడెంట్ రాజశేఖర్‌రెడ్డి, గడ్డి అన్నారం కార్పోరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా యువ జూనియర్ క ళాశాల యాజమాన్యం విద్యతో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం సంతోషదాయకమన్నారు. నామ మాత్రపు ఫీజులతో అన్ని వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న యువ కళాశాల యాజమాన్యం సేవలు హర్షణీయమన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అందుకనుగుణంగా యువ కళాశాల ముందుకు సాగడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తు యాజమాన్యాన్ని ప్రశంసించారు. కళాశాల డైరెక్టర్ నందికంటి భాస్కర్ మాట్లాడుతూ రాబోయే పరీక్షలకు ఈ స్పోర్ట్స్ మీట్ అనేది విద్యార్థుల మనో వికాసాన్ని పెంపొందించడంలో ఎంతోగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉత్తములుగా ఎదగాలన్న సంకల్పంతో యువ కళాశాల ముందుకు సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీ మతి లక్ష్మి శారద, అడ్మిన్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, వనస్థలిపురం బ్రాంచ్ ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్, అడ్మిన్ ప్రిన్సిపాల్ యం అనిల్, కళాశాల సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బాలల సందడి ..




ముషీరాబాద్ /రవీంద్రభారతి మేజర్ న్యూస్ : మాస్టర్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవాన్ని డిసెంబర్ 23న రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం "నాణ్యమైన విద్య" అనే అంశాన్ని ఆధారంగా చేసుకుని, ఐక్యరాజ్యసమితి స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలలో ఒకదానితో అనుసంధానంగా సాగింది. సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ ఈ. శ్రీనివాస్ రావు గారు, ప్రిన్సిపాల్ శ్రీమతి ఈ. మాధవి శ్రీనివాస్ గారు, మరియు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో, విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ వివిధ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.

## గత 17 ఏళ్ళుగా కార్తీక మాసం ప్రారంభంనుంచి దివంగత ముల్లే భుజంగ్‌రావు కుమారుల ద్వారా ఉచిత పూజా సామాగ్రి సేవలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్తికమాసం వచ్చిందంటేచాలు.... శ్రీఅయ్యప్పస్వామి శరణుఘోష నామస్మరణతో బస్తీలన్ని దద్దరిల్లిపోవల్సిందే. అంతేగాక శ్రీఅయ్యప్పస్వామి మహా పడిపూజలను సన్నిధానం నిర్వాహకులు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతుంటారు. ప్రధానంగా పడిపూజకు కావల్సిన పూజా సామాగ్రికి మార్కెట్‌లో భలే డిమాండ్ ఉంటుంది. అయితే అయ్యప్పస్వామి పడిపూజకు కావల్సిన పూజా సామాగ్రికి ఏలాంటి అద్దె డబ్బులు తీసుకోకుండా ఉచితంగా అందజేస్తే ఎంత బాగుంటుందో కదా.....అవునా .... నిజంగా అయ్యప్పస్వామి మహా పడిపూజకు కావల్సిన ప్రత్యేక పూజా సామాగ్రిని ఏలాంటి అద్దెను చెల్లించకుండా ఉచితంగా అందజేసేవారుసైతం ఉన్నారంటే ఏమాత్రం ఆశ్చర్యం పొందవల్సిన అవసరంలేదు. ఏందుకంటారు. ఇది నిజం.... దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవాలంటే అందుకు గతంలో మురికివాడలకు నిలయంగా భాసిల్లే జియాగూడ ప్రాంతానికివస్తే,అయ్యప్పస్వామి పడిపూజకు సంబంధించిన పూజా సామాగ్రికి ఏలాంటి అద్దె లేకుండా ఉచితంగా అందజేస్తున్నారు. ఈ పూజా సామాగ్రి కావల్సిన వారు వారం రోజులముందుగాని,నెల రోజులముందుగాని, ఆరు నెలల ముందుకూడ పూజాకు సంబంధించిన సామాగ్రిని బుకింగ్ చేసుకుంటే చాలు. వారికి తప్పకుండా ఉచితంగా పడిపూజకు సంబంధించిన పూజా సామాగ్రి అందుబాటులో ఉంచుతారు, పూజా అయిపోయిన తర్వాత తిరిగి వాపసు చేయవల్సి ఉంటుంది. జియాగూడలోని చారిత్రాత్మకమైన శ్రీరంగనాథస్వామి దేవాలయం ప్రధాన రోడ్డు సమీపంలోని రంగనాథ కల్చరల్ అసోసియేషన్ భవనం ఏదురుగానున్న భుజంగ్‌రావు గల్లీలో స్వర్గీయ ముల్లే భుజంగ్‌రావు అండ్ సన్స్ అయినా బొట్టు రామ్ గురుస్వామి,నేషనల్ హుమన్ రైట్ సోషల్ జస్టీస్ కమీషన్ కార్వాన్ నియోజకవర్గం కన్వీనర్ ఎం.ఎం.రావు (లడ్డు)లను సంప్రదిస్తే, వారు పడిపూజకు సంబంధించిన అన్ని రకాల పూజా సామాగ్రిని ఏలాంటి అద్దె లేకుండా ఉచితంగా అందజేస్తున్నారు. ముల్లే భుజంగ్‌రావు కుటుంబీకులు గత 17 ఏళ్లుగా జంట నగరంలోని పలు ప్రాంతాలనుంచి అయ్యప్ప స్వామి భక్తులు పడి పూజా, మండల పూజ,ఏప్రెల్ మాసంలో నిర్వ హించే శ్రీఅయ్యప్పస్వామి జన్మదినోత్సవ పూజ వేడు కలకు కావల్సిన పూజా సామాగ్రిని ఏలాంటి అద్దె లేకుండా ఉచితంగా అంద జేస్తున్నారు. అంతేగాక వారి స్వగృహంలోనే ప్రతి ఏటా 30 మందివరకు అయ్యప్పస్వాములకు ఉచితంగా సన్నిధానం సేవలు అందిస్తున్నారు. ఈ సన్నిధానంకు గత 13ఏళ్లుగా కాలినడకన శబరిమలైకు వెళ్ళిన గురుస్వామి బసవేశ్వర్ గురుస్వామి,బొట్టు రాం గురుస్వామి (రామేశ్వర్) గురుస్వాములుకల్సి సన్నిధానంను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వాములకు ప్రత్యేకంగా సన్నిధానంలో నిత్యం అధ్యాత్మిక,భక్తి బోధనలు,భక్తి పఠనంవంటి గురుస్వాములు బోధించి,వారిని మంచి మార్గంలోకి తీసుకువస్తున్నారు. తమవద్ద అయ్యప్పస్వామి పడిపూజకు సంబంధించి మూడు సెట్ల విగ్రహాలు పూర్తిగా అందుబాటులో ఉంటాయని,ఈ విగ్రహాలను ఉత్తర్‌ప్రదేశ్‌లోని అలీఘడ్‌నుంచి కొనుగోలుచేసి తీసుకువచ్చినట్లు బొట్టు రాం గురుస్వామి,ఎం.ఎం.రావులు "మేజర్‌న్యూస్"కు తెలిపారు. సరిగ్గా గత 18 ఏళ్ళక్రితం తమ ఇంట్లో అయ్యప్పస్వామి పడి పూజ చేద్దామంటే సకాలంలో పూజా సామాగ్రి లభించలేదని,దీంతో తాము ఎంతో బాధపడినామని, ఏ అయ్యప్ప భక్తులు ఏలాంటి నిరాశకు గురికాకుండ ఉండేందుకే, తాము అలీఘడ్‌నుంచి పంచలోహ విగ్రహాలను తీసుకువచ్చి,గత 17 ఏళ్లుగా జంట నగరంలోని పలు ప్రాంతాల్లోగల అయ్యప్ప సన్నిధానం భక్తులకు ఏలాంటి అద్దె లేకుండా ఉచితంగా పూజా సామాగ్రిని అందజేస్తున్నామని వారు చెప్పారు. తమవద్ద పంచలోహ విగ్రహాల సెట్,18 పడిపూజ సామాగ్రి షీల్డ్ మూడు సెట్లు,పడిపూజ సామాగ్రి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని,అంతేగాక పంచలోహ హారతి, ఏక హారతి,దశ హారతి,సూర్య హారతి,త్రికంఠి పడిస్టిక్ సెట్లుకూడ అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు. అయ్యప్పస్వామి పడి పూజలకు కావల్సిన పూజా సామాగ్రి కావల్సిన అయ్యప్ప భక్తులు పూర్తి వివరాలకు ఫోన్ 8977453166,9849677415,9885150837 అనే నెంబర్లను సంప్రదించాలని వారు కోరారు.



# వైశ్య లైమ్‌లైట్ అవార్డుల ప్రదానం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మహిళల కోసం వైశ్య లైమ్‌లైట్ అవార్డులు 2024 సోమవారం రాత్రి %ు౫జజ%లో ప్రదానం చేశారు. వైశ్య కమ్యూనిటీకి చెందిన కొంతమంది మహిళా సాధకులు వారి వృత్తిపరమైన నైపుణ్యం కోసం ఎంపిక చేయబడ్డారు మరియు 500 మందికి పైగా ప్రేక్షకుల సమక్షంలో వారిని సముచితంగా సత్కరించారు. సీనియర్ న్యాయవాది అనురాధ వొబ్బిలిశెట్టి, దుబాయ్‌లోని లీగల్ కన్సల్టెంట్ మరియు ఆర్య వైశ్య నుండి ప్రథమ మహిళ పైలట్ మధు కృష్ణబీ అరుణా సుబ్బారావు, మెలోడీ మేకర్‌బీ సునైనా బాదం, కామెడియన్ ఆఫ్ ది ఇయర్‌బీ దీప్తి మట్టా, ప్రొడక్షన్ మేనేజర్ ఆఫ్ ది ఇయర్ ఈ అవార్డులను అందుకున్న వారిలో కొందరు ఉన్నారు

ఆంధ్రప్రదేశ్‌లో జన్మించిన అనురాధ దుబాయ్‌కి వెళ్లి న్యాయవాద వృత్తిని నిర్వహిస్తోంది, మరణశిక్ష నుండి జీవిత ఖైదుకు తగ్గించడం ద్వారా 14 మంది భారతీయుల ప్రాణాలను కాపాడింది. ఆమె దుబాయ్‌లో చాలా మంది అమాయక నిందితులకు సహాయం చేసింది.మైసూరుకు చెందిన మధు కృష్ణ ఇప్పుడు ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లో కెప్టెన్‌గా ఉన్నారు. ఆమెకు 20 ఏళ్ల అనుభవం ఉంది. పైలట్లకు సమయం చాలా విలువైనది. కొన్నిసార్లు మనం త్వరితగతిన పని చేయాల్సి ఉంటుంది, అని ఆమె సన్మానం తర్వాత మాట్లాడుతూ అన్నారు.దీప్తి మట్టా దక్షిణ భారతదేశంలోని చిత్ర పరిశ్రమలో మొదటి మహిళా ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్. ఆమె 60కి పైగా చిత్రాలకు పనిచేశారు.ఇతర అవార్డు గ్రహీతలలో డాక్టర్ శిరీషా బైసాని, తయారీదారు ఆఫ్ ది ఇయర్‌బీ నాగరుచిక కిరణ్, స్టార్టప్ ఆఫ్ ది ఇయర్, శృతి కార్తీక్, %చీ=×%, దుబాయ్, యూఏఈ, బిజినెస్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్ బీ వాణి నాగేంద్ర, సింగర్ ఆఫ్ ది ఇయర్‌బీ చైతన్య జైని, బ్యూరోక్రాట్ ఆఫ్ ది ఇయర్‌బీ పద్మజా రాణి కె, సంవత్సరపు ప్రభుత్వ అధికారిబీ సుస్మిత వుప్పా, - %చీ=×%, ఆస్ట్రేలియా సంగీత కళాకారిణి బీ మీరా రమేష్, విద్యావేత్త ఆఫ్ ది ఇయర్, తిరుచ్చి, తమిళనాడుబీ అశ్విని శ్రీకాంత్, చెఫ్ ఆఫ్ ది ఇయర్, బెంగళూరుబీ రజనీ శకుంతల, సంవత్సరపు రచయిత్రిబీ సౌజన్య %వీు%, ఇన్స్పిరేషనల్ ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ది ఇయర్ మరియు రాఘవ రత్న, బిజినెస్ ఉమెన్ ఆఫ్ ది ఇయర్, %ూూ

%కమ్యూనిటీ సేవ మరియు కమ్యూనిటీ ప్రాముఖ్యత తెలియజేసే కార్యక్రమంలో భాగంగా మొత్తం 17 మంది వైశ్య మహిళలను గుర్తించి, కొంతమంది ప్రముఖులు సత్కరించినట్లు వైశ్య లైమ్‌లైట్ అవార్డుల వ్యవస్థాపకుడు శివ కుమార్ ఎమ్మిడి తెలిపారు.

గాయని మంగ్లీ, %వీ ు+% వెంకటేష్, మాజీ %వీు%బీ శ్రీమతి నైనా జైస్వాల్, టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణిబీ శ్రీమతి కలువ సుజాత, తెలంగాణ ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్‌బీ శ్రీ గణేష్ బిగాల, మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్‌బీ %వీ%  ఉప్పల శ్రీనివాస్, మాజీ చైర్మన్, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌బీ %వీ% అమరవాది లక్ష్మీనారాయణ, మాజీ ఛైర్మన్, తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిబీ డాక్టర్ %ు.ూ% శరవణ, %మీజ% కర్ణాటక మున్నగు అతిథులు పాల్గొని అవార్డులను అందజేశారు.మహిళలు గొప్ప నాయకులు. మల్టీ టాస్కింగ్, బహువిధి వారికి సహజంగానే వస్తుంది. వారు సంక్షోభాలను చక్కగా ఎదుర్కొంటారు. వైశ్య స్త్రీలు ఎవరి కంటే తక్కువ కాదు. వారు సూపర్ అచీవర్లు(సాధకులు) . దురదృష్టవశాత్తు, వారికి గుర్తింపు మరియు ప్రోత్సాహం పొందడానికి ఫోరమ్ లేదు. వైశ్య సమాజంలోని మహిళలను గుర్తించి ప్రోత్సహించేందుకు వైశ్య లైమ్‌లైట్ ప్రోగ్రామ్ చేస్తుందని వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ వ్యవస్థాపకుడు శివ కుమార్ ఎమ్మిడి అన్నారు.ఎఫ్‌టిసిసిఐ మాజీ ప్రెసిడెంట్ గౌరా శ్రీనివాస్ ఈ అవార్డుల జ్యూరీ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ఇవి 7వ ఎడిషన్ అవార్డులని ఆయన తెలిపారు. వైశ్య లైమ్‌లైట్ అవార్డులు చాలా ప్రాముఖ్యతను పొందుతున్నాయి, అన్నారాయన తమ పరిశ్రమలో, ఎంచుకున్న వృత్తులు మరియు రంగాలలో వైశ్య మహిళలుసాంప్రాయేతర రంగాల్లో అభిరుచితో ముదుకు పోతున్నారు . ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అలాంటి మహిళలను ఆహ్వానించడం జరిగింది . అవార్డు ప్రతిపాదనలు స్వీయ-నామినేషన్‌లు. కమ్యూనిటీ నెట్‌వర్క్‌లు మరియు సంస్థల ద్వారా ప్రపంచవ్యాప్తంగా సేకరించబడ్డాయి అని , శివ కుమార్ ఎమ్మడి తెలియజేశారు.జ్యూరీ అవార్డులతో పాటు, పబ్లిక్ ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఎంపికైన మరికొందరు మహిళలు కూడా సత్కరించబడ్డారు.మానేపల్లి జ్యువెలర్స్ తాజా ఆభరణ సేకరణను ప్రదర్శించడానికి ర్యాంప్ వాక్ నిర్వహించబడింది, ఈ సంస్థ అవార్డుల కార్యక్రమానికి ఎంతో ప్రోత్సాహన్ని అందించింది

## సావిత్రిబాయి పూలేకు భారతరత్న ఇవ్వాలి ..

### సావిత్రిబాయి పూలే ఉత్సవ కమిటీ నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : సామాజిక ఉద్యమకారుని సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాలు వచ్చే నెల జనవరి 3న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు సావిత్రిబాయి పూలే ఉత్సవ కమిటీ చైర్మన్ పి పరమేశ్వరి వెల్లడించారు. ఈ మేరకు ఆమె బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఉత్సవ పోస్టర్ ను హైకోర్టు అడ్వకేట్ నాగుల శ్రీనివాస్ యాదవ్, ఎస్ బి ఎఫ్ చైర్మన్ గోపి బోయ, మాదారం మంజుల, గగనం వెంకటస్వామి, సరస్వతి ,అలివేలులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. సావిత్రిబాయి పూలే కి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు. జన్మదిన వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు. సామాజిక ఉద్యమ మహిళా ప్రతినిధులకు ఎమ్మెల్సీ ఇవ్వాలని అన్నారు. సావిత్రిబాయి జన్మదిన వేడుకలను ముఖ్యమంత్రి ముఖ్యఅతిథిగా విచ్చేయాలని కోరారు. పాఠశాలలో బాలికలకు ఆర్గానిక్ న్యాప్కిన్లను ఉచితంగా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పర్యావరణ నియంత్రణకు ఆర్గానిక్ బ్యాగ్స్ ను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలకు వారు విజ్ఞప్తి చేశారు.

## 'నాగన్న పదాలు' పుస్తకావిష్కరణ..



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బీసీ భవన్ విద్యానగర్‌లో 'నాగన్నపదాలు' పుస్తకావిష్కరణ జరిగింది.నమిలికొండ నాగేశ్వరరావు ఈ కవిత్వాన్ని వెలువరించారు.రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఈ కవిత్వాన్ని ఆవిష్కరించారు.తెలంగాణ రాష్ట్ర కవుల సంఘం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.సంస్థ అధ్యక్షులు కవి సుతారపు వెంకటనారాయణ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం...




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : నేషనల్ కన్స్యూమర్‌రైట్స్ డే 'టీ-హబ్'లో నిర్వహించారు.కన్స్యూమర్ రైట్ ఆర్గనైజేషన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.బండప్రకాశ్ ముదిరాజ్(డిప్యూటీ చైర్మన్, తెలంగాణ శాసనమండలి), నర్రా రవికుమార్,(ఇండియన్ బిజినెస్,సోషల్ వర్కర్), డి.అరుణలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో కొనుగోలు చేసిన వస్తువులు ఉత్పత్తుల్లో నాసిరకం ఉంటే కన్స్యూమర్ కోర్టులకు వెళ్ళి న్యాయం పొందవచ్చునని వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శోభన్‌బాబు పేర్కొన్నారు. వినియోగదారుల హక్కుల దినోత్సవం ను పురస్కరించుకుని సెమినార్ నిర్వహించారు.గోగర్ల శోభన్ బాబు ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.

## కవి 'కర్నాటి' పుస్తకావిష్కరణ

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణకవులసంఘం సుతారపు వెంకట నారాయణ అధ్యక్షతన త్యాగరాయగానసభలో కవిసమ్మేళనం, పుస్తకావిష్కరణ జరిగింది.కర్నాటి రఘురాములు గౌడ్ రచించిన 'విశ్వశాంతికి ఖురాన్ సందేశం'పుస్తకావిష్కరణసభ నిర్వహించారు.ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్యతో పాటు కవి మిద్దెసురేష్, కవి అనుమల ప్రభాకరాచారి(పుస్తక సమీక్ష) ,కవి దొంతరబోయిన దైవాదీనం పాల్గొన్నారు.

# నేషనల్ ఫార్మథాన్ 2024 స్థిరమైన వ్యవసాయానికి పునాది వేసిన వేడుక




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): నేషనల్ ఫార్మథాన్ 2024లో నాగరత్నం నాయుడు ఫార్మ్ వేదికగా నిర్వహించిన ఈ కార్యక్రమం, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ,1,000 మంది విద్యార్థులు 200 రైతులు 200 వినియోగదారులు10 ప్రఖ్యాత ప్రముఖులు పాల్గొనడం ద్వారా అద్భుత విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమం యువ రైతుల భవిష్యత్ ఆవిష్కరణలపై నవరత్నం నవరత్నాలు ప్రాజెక్ట్ పై చర్చలకు కేంద్రీకృతమైంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా యువ రైతులకు శిక్షణనిచ్చి, భారత వ్యవసాయ రంగానికి ఆధునిక మార్గాలు చూపించాలనే లక్ష్యంతో 20 విభాగాల పోటీలలో విజేతలను సత్కరించారు. ప్రధాన అంశాలు: అగ్రి ఫెలోషిప్ ప్రోగ్రాం:
యువ రైతులకు మార్గదర్శకత్వం అందించేందుకు రూపొందించిన ప్రణాళిక.
ఎంపిక అమలు ప్రక్రియలు: యువ రైతులను శక్తివంతం చేసి, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించే వ్యూహాలు. ప్రముఖ వక్తలు : వేణు గోపాల్ ఏవి సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు, నాగరత్నం నాయుడు ఆతిథ్య ఆహ్వానకర్త ,వెంకట రెడ్డి ఎస్వీఆర్ గ్రూప్ చైర్మన్ ,డా. మురళీధరన్ ఆచార్య స్థిరమైన అభివృద్ధి నిపుణుడు, పి. విజయ గోపాల్ రెడ్డి అగ్రి నాయకుడు, ప్రొ. డి. నరసింహ రెడ్డి పర్యావరణ, అభివృద్ధి నిపుణుడు, భాస్కర్ రెడ్డి దాసరి సీబీఐటి వ్యవస్థాపకుడు, వ్యవసాయంలో సాంకేతికత సంప్రదాయాలను మిళితం చేసే దిశగా తన దృష్టి వెల్లడించారు. ఆవిష్కరణలు స్థిరత్వానికి గౌరవం:
డా. మురళీధరన్ ఆచార్య,మవురం మల్లికార్జున రెడ్డి, తమ పరిశోధనలతో సర్క్యులర్ ఎకానమీ మోడల్స్ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు.ప్రొ.పురుషోత్తమ రెడ్డి సమగ్ర, స్థిరమైన అభివృద్ధికి ప్రాముఖ్యతను తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అంశాలు: గోపాల్ వ్యవసాయంలో టెక్నాలజీ పరిష్కారాలను ప్రోత్సహించిన ఏవి సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు.
డా. రాజా కృష్ణ మూర్తి, స్మార్ట్ క్లైమేట్ అగ్రికల్చర్ నిపుణుడు. అన్నీ వైలెట్, స్ట్రాటజీ ఏం. వ్యవస్థాపకురాలు, వ్యవసాయ విద్యకు ఏఐ ఆధారిత మార్గాలను అందించారు. హితేశి దత్త, సాంప్రదాయాలను స్థిరత్వాన్ని కలిపే నైపుణ్య నాయకురాలు,భవిష్యత్తు కోసం పునాదులు: ఈ ఫార్మథాన్ ఒక కార్యాచరణగా మాత్రమే కాకుండా, వీ హీల్ ది ఎర్త్ ఇనిషియేటివ్లి అకాడమీ ఆఫ్ సోషల్ ఫ్రాంచైజింగ్ గివ్-ఏఎన్ నెట్వర్క్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ లను శక్తివంతం చేసే గొప్ప కార్యక్రమంగా నిలిచింది.ఈ కార్యక్రమం వ్యవసాయ మార్పులకు, సంయుక్త కృషికి, యువ నాయకుల శిక్షణకు ఒక ప్రామాణిక దిశను ఏర్పరచింది. అందరూ కలిసి భవిష్యత్ను ఆవిష్కరిద్దాం పచ్చదనానికి, సమానత్వానికి, మరియు స్థిరత్వానికి!మరింత సమాచారం కోసం: నేషనల్ ఫార్మథాన్ 2024 (https://nationalfarmathon.com)

### ఏషియన్ పెయింట్స్ వేర్ ది హార్ట్ ఈజ్' సీజన్ 8లో..

# సంస్కృతి, సృజనాత్మకత, ఆత్మీయతతో కూడిన తాప్సీ ఇంట్లోకి అడుగు

హైదరాబాద్,మేజర్ న్యూస్: అది ఒక అందమైన ఇల్లు. ఇల్లు అనడం కంటే అది ఒక ఇంద్రభవనం అనడం సబబు ఏమో? ఎందుకంటే, ఆ ఇంట్లో ప్రతి మూల ఎంతో అందంగా తీర్చిదిద్దబడింది. చూడటానికి రెండు కళ్లు చాలవు, అంత బాగుంటుంది. ఆ ఇంటిని చూస్తే మనస్సు ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. ఇంతకీ ఆ ఇల్లు ఎవరిది అనే ప్రశ్నే కదా! ఆ ఇల్లు ప్రముఖ బాలివుడ్ సినీ నటి తాప్సీది. 'ఏషియన్ పెయింట్స్ వేర్ ద హార్ట్ ఈజ్' సీజన్ 8 తాజా ఎపిసోడ్లో తాప్సీ పన్ను తన ముంబయి ఇంటి తలుపులు తెరిచింది. తన ప్రత్యేక ప్రపంచాన్ని చూపించారు. తెరపై ఎన్నో పాత్రలతో ప్రేక్షకుల మనస్సు దోచుకున్న ఆమె తన ఇంటిని తన వ్యక్తిత్వానికి అనుగుణంగా తీర్చిదిద్దారు. ఈ ఇల్లు ఆమె వ్యక్తిత్వాన్ని అద్భుతంగా ప్రతిబింబిస్తుంది.ముంబయిలో ఉన్న ఆ ఇంటి ప్రత్యేకతే వేరు. అది కేవలం ఒక ఇల్లే కాదు, ఆమె కుటుంబ మూలాలు, ఆత్మను ప్రతిబింబిస్తుంది. 'ఇల్లు అనేది నా కుటుంబం ఉన్న చోటు. నేను నా చెల్లితో చాలా దగ్గరగా ఉంటాను. ఆమె ఎక్కడ ఉంటే అదే నా ఇంటిగా భావిస్తాను' అని తాప్సీ చెప్పింది. ఆమె చెల్లి కూడా జీవితంలో ఒక భాగం. ఢిల్లీ నుంచి హైదరాబాద్, హైదరాబాద్ నుంచి ముంబయి వరకు ఆమె ప్రయాణం ఎంతో ఉత్తేజకరంగా ఉంటుంది. అక్కా చెల్లెలు బంధం తన తండ్రి చాచా మధ్య ఉన్న సాన్నిహిత్యానికి ప్రేరణగా నిలిచింది. తాప్సీ చిన్నప్పుడు రెండు పడక గదుల అపార్ట్మెంట్లో జీవితం గడిపేది. ఆ ఇంట్లో ఎనిమిది మంది కుటుంబ సభ్యులతో కలిసి ఉన్న రోజులు, వ్యక్తిగత స్థలానికే లోటు ఉన్నా.. ఆనందంగా ఎలా ఉండాలో నేర్పింది. ప్రేమగా 'పన్ను పింద్' అని పిలుస్తుంది. డిజైన్లో టెక్స్చర్డ్ గోడలు, ఎక్స్పోజ్డ్ బ్రిక్, చెక్క పనితో చేసిన ప్యానెలింగ్ వంటి



ప్రత్యేకతలతో పాటు మట్టిరంగుల టోన్లు ఉపయోగించబడి, గ్రామీణ, సాన్నిహిత్య వాతావరణాన్ని సృష్టించాయి. ఈ అంతస్తు మొత్తాన్ని సంపన్నంగా చూపించే ప్రధాన అంశాలు, పొడవైన కిటికీలకు చెక్కతో రూపొందించారు. ఎంతో శ్రద్ధగా చెక్కబడిన ఫ్రేమ్స్, అద్దపు కళాఖండాలు ఉన్నాయి. హస్తకళతో చేసిన ఫర్నిచర్, ఫుల్కారి అప్హోల్స్టరీ, ఆమె జీవిత కథను చెప్పే వ్యక్తిగత వాల్లీ ఆర్ట్ గోడ వంటి హస్తకళ ఇంటికి మరింత ప్రత్యేకతను తెచ్చాయి. ఒక గోడపై, స్త్రీ బలం, గౌరవాన్ని కొనియాడే గురు గ్రంథ్ సాహిబ్ నుంచి ఒక కొటేషన్ ప్రత్యేకంగా అలంకరించింది. దీనిపై తాప్సీ చెబుతూ.. 'రాజులకు జన్మనిచ్చే స్త్రీని మీరు ఎలా తక్కువగా చూడగలరు?' అంటూ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.
మొక్కలపై తన ప్రేమను ప్రతిబింబించేలా ఆమె ఇంటి మొత్తం 137 మొక్కలను పెట్టారు. అవకాడో మొక్క ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇంట్లో తాటి చెక్కను విస్తృతంగా ఉపయోగించారు.

# అంతర్ విభాగ శోధనకు ప్రాధాన్యం..

## నైపుణ్యోపన్యాసంలో స్పష్టీకరించిన జార్జ్ వాషింగ్టన్ వర్సిటీ ప్రొఫెసర్ కౌసిక్ సర్కార్



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అంతర్ విభాగ పరిశోధన(ఇంటర్ డిసిప్లినరీ రీసెర్చ్)కు ప్రాధాన్యం పెరుగుతోందని, అత్యాధునిక పరిశోధనలు అందుకు ఊతం ఇస్తున్నాయని అమెరికాలోని జార్జ్ వాషింగ్టన్ విశ్వవిద్యాలయ మెకానికల్, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ కౌసిక్ సర్కార్ అన్నారు.
గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'రెండు అంశాల కథ : ఇమేజింగ్, థెరప్యూటిక్స్, టిష్యూ ఇంజనీరింగ్ కోసం బబుల్స్ (బుడగలు), విస్కోలాస్టిక్ మీడియంలో వినియోగం' అనే అంశంపై మంగళవారం ఆయన నైపుణ్యోపన్యాసం చేశారు. ఈ రంగంలో తాను చేస్తున్న బహుళ విభాగ పరిశోధనలను వివరిస్తూ, ఆరోగ్య పరిరక్షణ, అంతరిక్షం (ఏరోస్పేస్)లో ఇంజనీరింగ్ అప్లికేషన్లు, వాటి భవిష్యత్తు గురించి ఆసక్తిని పెంపొందించారు.అల్ట్రాసౌండ్-సహాయక ఎముక, మృదులాస్థి కణజాల ఇంజనీరింగ్ లో మైక్రోబబుల్ వాటి వినియోగాలను ప్రొఫెసర్ కౌసిక్ వివరించారు .ముఖ్యంగా త్రీడీ-ప్రింటెడ్ పరంజాల సందర్భం లో, చికిత్సా విధానాలను విప్లవాత్మకంగా మార్చడానికి,రోగి ఫలితాలను మెరుగుపరచడా నికి ఈ సాంకేతికతల సామర్థ్యాన్ని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. నిర్దిష్ట క్లినికల్ ప్రయోజనాల కోసం బుడగలను రూపొందించడానికి ఇంజనీరింగ్ ను ఎలా ఉపయోగించవచ్చనే దానిపై డాక్టర్ సర్కార్ పలు అంతర్దృష్టులను, అంతర్ విభాగ స్వభావాన్ని నొక్కి చెప్పారు. తొలుత, గీతం ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ.అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించారు. ఏరోస్పేస్, మెకానికల్ ఇంజనీరింగ్ లోని అభివృద్ధి చెందుతున్న రంగాలలో ప్రొఫెసర్ కౌసిక్ పరిశోధన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఏరోస్పేస్ ప్రొపల్షన్ సిస్టమ్స్ లో బబుల్ ఇమేజింగ్ ఒక ముఖ్య పాత్ర పోషిస్తోందని డాక్టర్ ఖాన్ పేర్కొన్నారు. ఈ నైపుణ్యోపన్యాసాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.




## కార్పొరేటర్ శ్రవణ్ చొరవతో మురుగు నీటి సమస్యకు చెక్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్ మెట్ లో కార్పొరేటర్ చొరవతో మురుగు నీటి సమస్య కు చెక్ పడింది. ఇక్కడ గత కొంత కాలంగా వర్షపు నీరు, మురికి నీటి సమస్యలు ఉన్నా యని, దీంతో పలు ఇళ్ల ముంగిటకు మురుగు నీరు చేరడంతో తీవ్ర ఇబ్బంది కలుగుతుందని స్థానికులు, కార్పొరేటర్ కు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ మంగళవారం ఓల్డ్ నేరేడ్ మెట్ లో పర్యటించారు. ఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మురుగు నీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దాదాపు 1 లక్ష రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా పైపులు వేసి, అండర్ గ్రౌండ్ డ్రైనేజీని మరమ్మ త్తు చేయించినట్టు కార్పొరేటర్ తెలిపారు. సకాలంలో పనులు చేపట్టినందుకు స్థానికు లు, కార్పొరేటర్ శ్రవణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మురళీ గౌడ్, రవి, నందుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జ్వలిత సాహిత్యం ఆవిష్కరణ..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్ 'తోపుడు బండి సాదిక్' వేదిక పై జ్వలిత నవల 'ఎర్రరంగు బురద' కన్నడ అనువాదాన్ని బుక్ ఫెయిర్ చైర్మన్ యాకుబ్ , ఆంగ్లానువాదం'రెడ్ మైర్'తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి 'సంఘటిత' స్త్రీవాద కవిత్వ సంకలనం కన్నడానువాదాన్ని పప్రముఖ విర్శకురాలు కొల్లాపురం విమల ఆవిష్కరించారు. ఈ మూడు అనువాద పుస్తకాల ఆవిష్కరణ సభకు డాక్టర్ నాళేశ్వరం శంకరం అధ్యక్షత వహించారు. ఘనంగా జరిగిన ఈ సభకు బెంగుళూరు నుండి కన్నడానువాదకులు ఎస్.డి. కుమార్, సప్తగిరి పబ్లికేషన్స్ శ్రీనివాస్, నవ తెలంగాణ ఆనందాచారి, మందరపు హైమావతి, స్వాతి శ్రీపాద, తరుణి పత్రిక కొండపల్లి నీహారిణి, పి.ఓ.డబ్ల్యూ. సంధ్య, బండారు విజయ, నాంపల్లి సుజాత పాల్గొన్నారు.

# విజేత..




ముషీరాబాద్ మేజర్ న్యూస్ : అగ్గి అభీజ్ఞ గురువు- అగ్గి నాగేష్ .జాతీయ స్థాయి సంగీత పోటీల్లో పాల్గొంది ఈ చిన్నారి.రాష్ట స్టాయి పోటీల్లో తన గానానికి పాటకి..వీణపై చూపిన ప్రతి భకు అభీజ్ఞ విజే త గా నిల్చింది.సాంస్కృతిక కళాక్షేత్ర ఈ పోటీలను నిర్వహించింది.

## 27న బుక్ ఫెయిర్‌లో త్రికాల నవల ఆవిష్కరణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చారిత్రక, సాంఘిక దురాచారాల పై రచించిన త్రికాల నవల ఆవిష్కరణ ఈనెల 27న హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో నిర్వహించనున్నట్లు రచయిత , డాక్టర్ సంధ్యా విప్లవ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మిత్రుడు డాక్టర్ హరికాంత్ తో కలిసి ఆమె మాట్లాడారు. త్రికాల నవలకు ఉగాది 2023 పురస్కారం లభించినట్లు చెప్పారు. తన మరో నవల అరుణిమ జీవిత గాథ పుస్తకావిష్కరణ సైతం ఇదే రోజు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పూర్వ బిసి కమిషన్ , సాహితీవేత్త బిఎస్ రాములు, ప్రముఖ సామాజిక ఉద్యమకారుని పిఓడబ్ల్యు సంధ్య, ప్రముఖ జర్నలిస్టు, రచయిత వేణుగోపాల్ తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మేము పర్యటన చేసిన ప్రతి చోటా పని నడుస్తది కేవలం మీరు మీ బాధలు చెప్పడమే ఆలస్యం

## మోండా మార్కెట్లో ఎటువంటి సమస్యలు ఉంటే కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుంది -మోండా మార్కెట్లో డాక్టర్ కోట నీలిమ





హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మకమైన మోండా మార్కెట్ వివిధ సమస్యలతో అల్లాడిపోతుంది, ఇది విక్రయకర్తలు మరియు నివాసితులపై ప్రభావం చూపిస్తోంది. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదం స్థానిక వ్యాపారాలకు తీవ్రమైన దుష్ప్రభావం చూపించగా, దీనికి తోడు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఉన్నాకూడా, పాతది కావడ మూలాన మురుగునీరు పరిసరాలలో పొంగిప్రవహిస్తూ అక్కడి వ్యాపారులకూ, నిర్వాసితులకూ అనారోగ్యానికి గురిచేస్తున్నాయి. కొత్త పైప్ లైన్ నిర్మించి డ్రైనేజీ వ్యవస్తను సరిచేయాల్సిన అవసరం ఎంతైనావుంది. మోండా మార్కెట్ లో వీధిదీపాలు కొన్నిచోట్ల వెలగక, మరికొన్నిచోట్ల లేకపోవడం వలన భద్రతా సమస్యలు తెలెత్తుతున్నాయి అని వ్యాపారాలు తెలిపితే సంబంధించిన విద్యుత్ అధికారులకు తగినచోట్లో స్ట్రీట్ లైటు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మార్కెట్ వ్యాపారి భద్రత కోసం సీసీటీవీ ఏర్పాటు చేయాలని వ్యాపారులు కోరితే మార్కెట్ పిఎస్ రాఘవేంద్ర గారిని అతి త్వరలో సీసీటీవీ సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు మోండా మార్కెట్ చెందిన కాంగ్రెస్ నాయకులు సీసీటీవీ పెట్టడానికి స్పాన్సర్స్ కూడా తీసుకురావాలని లోకల్ డివిజన్ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు అయినా అందర్నీ కోరారు.

# వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

## -రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్






సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించవల్సిన అవసరం ఎంతో ఉందని, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "జాతీయ వినియోగదారులు హక్కుల దినోత్సవం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా డి.ఎస్.చౌహాన్ మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం-1986 డిఎంబర్,24వ తేదిన అమలులోకి వచ్చిందని, ఈ చట్టం వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించేడానికి వినియోగదారుల ఫోర మ్స్ ఎంతో చక్కగా పనిచేస్తున్నాయని ఆయన ప్రశంసించారు. డిజిటల్ విధానం,వర్చువల విచారణాలద్వారా వినియోగదారులకు సత్వరమే న్యాయం అందేలా సంఘాలు పనిచేయాలని ఆయన సూచించారు. వినియోగదారులు ఆహార పదార్థాలు,నగులు, ఇతర ఏ వస్తువైన కొనుగోలు చేసేటప్పుడు ధర,నాణ్యత ప్రమాణాలు తెలుసుకుని కొనుగోలు చేయాలని, ఏక్కడైనా అన్యాయం జరిగితే సత్వరమే వినియోగదారుల ఫోరమ్‌లో ఆర్జీని దాఖలు చేసి,నాయపరంగా నష్ట పరిహారం పొందాలని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారుల హక్కులు,చట్టాలపై అన్ని వినియోగదారుల సంఘాలు ప్రత్యేక కృషి చేస్తున్నాయని ఆయన అభినందించారు. ప్రజలతోపాటు పాఠశాల,కళాశాల విద్యార్థుల్లోకూడ వినియోగదారుల చట్టాలపై చైతన్యం కల్పించాలని,ఆహార తనిఖీల్లో శాఖాధికారులు,నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆయన అన్నారు. వినియోగదారులు ఏక్కడకూడా నష్ట పోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని,నకిలీ వస్తువుల మోసాల నుంచి బయటపడాలంటే వినియోగదారుల్లో తగిన చైతన్యం అవసరంఅని ఆయన చెప్పారు. వినియోగదారుల సంఘాల సూచనలు,సలహాలు తప్పక పరగణలోకి తీసుకుంటామని ఆయన అన్నారు. అనంతరం వినియోగదారుల చట్టాలపై ఉపన్యాసం ఇచ్చిన విద్యార్థులకు కమీషనర్ చేతులమీదుగా ప్రత్యేకంగా బహుమతులు అందజేసి,వారిని అభినందించారు. అంతకుముందు తూనికల,కొలతల శాఖ ఏర్పాటు చేసిన వివిధ రకాల వస్తువుల స్టాల్‌లను ఆయన ప్రత్యేకంగా సందర్శించి, అధికారులకు తగిన దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో డి.సి.ఎస్.ఓ. రమేష్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేజేజర్ అరుణ్ సాయి, తూనికల ,కొలతల అధికారి శివానంద్,ఆరోరా కళాశాల ప్రొ.అర్జున్‌రావు,వివిధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ ఫ్రెండ్స్‌పై అవగాహన



హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ బెటాలియన్ ఎన్.సీసీ ఆధ్వర్యంలో మంగళవారం నార్కోటిక్ డ్రంగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని హయత్నగర్ లోని వార్డెన్ డేట్ స్కూల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ యాంటీ నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్య పాల్గొని విద్యార్థులకి డ్రగ్స్ తీసుకోవడం వలన జరిగే అనర్థాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నార్కోటిక్ డ్రగ్స్ ను కంట్రోల్ చేయడానికి ప్రత్యేకమైన టీములను ఏర్పాటు చేశామన్నారు. హొటల్స్, పబ్స్,రిసార్ట్స్, రెస్టారెంట్లలో ప్రతేకమైన డాగ్స్ ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు.. అలాగే మీడియా కూడా ప్రజలలో, ముఖ్యంగా విద్యార్థులలో అవగాహన ఇప్పించాలని కోరారు.

# క్రీస్తు సందేశం లోకానికి మార్గదర్శం

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్..క్రీస్తు సందేశం లోకానికి ఎంతో మార్గదర్శం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎఎస్ రావునగర్ డివిజన్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా బిఎల్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో నియోజక వర్గ పరిధిలోని అన్ని డివిజన్ల పాస్టర్లకు దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రేమ,కరుణ ద్వారా మానవాళిలో అనందం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ అదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి,జెరిపోతుల ప్రభుదాస్,పార్టీ నాయకులు,పాల్గొన్నారు.

# నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

## జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం మానవత్వం సందేశాలను చాటే పవిత్రమైన పండుగగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు.ఈ క్రిస్మస్ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం, శాంతి , ఆనందం నింపాలని ఆయన ఆకాంక్షించారు.సామరస్యం ,స్నేహభావంతో క్రిస్మస్ పండుగ అన్ని మతాలకు చెందిన ప్రజలు కలిసి ఆనందంగా జరుపుకునే సంబరమని, ఇది సామాజిక సమగ్రతకు ప్రాముఖ్యతను చాటుతుందన్నారు.కమిషనర్ ఈ సందర్భంగా నగర ప్రజలను హైజీన్ క్లీన్లీనెస్ మీద దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అందరి సహకారంతో నగరాన్ని శుభ్రంగా ఉంచి, సమర్థవంతమైన అభివృద్ధికి దోహదం చేయాలనీ కోరారు.క్రిస్మస్ పండుగ సందర్భంగా జిహెచ్ఎంసి నగర ప్రజ్లకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు..

# నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు


## తెలియజేసిన డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి క్రిస్మస్ పండుగ సందర్భంగా నగర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ పండుగ యేసు క్రీస్తు ప్రసాదించిన ప్రేమ, శాంతి, సహనానికి ప్రతీక అన్నారు. ఈ క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరికీ సంతోషం, ఆరోగ్యం, శాంతి కలగాలని, అన్ని కుటుంబాలలో ఆనందం నిండిపోవాలని కోరారు.పేదవారికి, నిరుపేదలకు సాయం చేయడం ద్వారా క్రిస్మస్ సారాన్ని పంచుకోవాలని ఆమె సూచించారు. యేసు క్రీస్తు బోధనలు మన జీవితానికి మార్గదర్శకంగా నిలుస్తాయని ఆమె పేర్కొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

## - డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో: అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మేలు చేస్తుందని జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పెద్ద మనసుతో రాష్ట్ర ప్రజలకు నేనున్నానని భరోసా కల్పిస్తూ, వారికి వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు రాకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తార్నాకలోని డిప్యూటీ మేయర్ గారి నివాసం లో, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన రెడ్డి గారితో కలిసి సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధితుడు వేణు గోపాల్ రెడ్డి గారికి అందజేశారు.



# ముఖ్యమంత్రి సహాయనిధితో పేదల వైద్యానికి భరోసా

## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయనిధితో పేదల వైద్యానికి భరోసా నిలుస్తోందని, నియోజకవర్గంలోని నిరుపేదలందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ తెలిపారు. ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన మనిశేఖర్ గౌడ్ కి 26,000, విజయ గీతంజలి కి 60,000, బి. పద్మా కి 60,000 చెక్కులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొబ్బరంగారావు, సిహెచ్ బుచ్చిరెడ్డి, కూన రాఘవేందర్ గౌడ్, మల్లేష్ యాదవ్, అరుణ్ కుమార్, కె శంకర్, ప్రభాకర్ రెడ్డి, జహంగీర్, సురేందర్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, లబ్దిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్జరీ డాక్యుమెంట్లు తయారు చేసి రిజిస్ట్రేషన్‌లు చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్పేట సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులను పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్మంఘాట్ గ్రీన్ పార్క్ కాలనీకి చెందిన ముడవత్ దీప్లా నాయక్, నందనవనానికి చెందిన కీతవత్ పూల్ సింగ్, అబ్దుల్లాపూర్ మెట్టు కు చెందిన మాచగోని రంగయ్య, బిరాదర్ మారుతి, స్వామి నాయక్, రమేష్ నాయక్ మరి కొంతమంది వ్యక్తులు కలిసి చాలాకాలంగా ఎటువంటి రిజిస్ట్రేషన్లు జరగని ప్లాట్లను గుర్తించి, అట్టి ప్లాట్ల యొక్క సీసీ కాపీ ల ద్వారా ఒరిజినల్ డాక్యుమెంట్ లాగా ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి అట్టి డాక్యుమెంట్స్ ద్వారా అమాయకులను మోసం చేసి రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. గండి చెరువు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 183, 186, 187, 188, 189 లాలోని చాలాకాలంగా రిజిస్ట్రేషన్ జరగని కొన్ని ప్లాట్లను వీరు గుర్తించి అట్టి ప్లాట్ ల యొక్క సీసీ కాపీ ద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి నకిలీ వ్యక్తుల ద్వారా మరియు ఫోర్జరీ డాక్యుమెంట్ల ద్వారా ఉషాకిరణ్ మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి, మార్గదర్శి ఫైనాన్స్ వారికి విక్రయించారు.



వీరు చేస్తున్న మోసంను గుర్తించిన ఒక ప్లాట్ ఓనర్ వాణి భర్త శ్యామ్ ప్రసాద్ ఫిర్యాదు పై వారందరిపై కేసు నమోదు చేసి మూడవత్ దీప్లా నాయక్, కితావత్ పూల్ సింగ్ మరియు రంగయ్య లను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించామన్నారు.

# రియల్ ఎస్టేట్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్తా : ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

## అసోసియేషన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇచ్చారు. తెలంగాణ రియాల్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ సుమారు 20 శాతం యువత ఉపాధి పొందుతున్న రియల్ ఎస్టేట్ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని ఆ దిశగా మీరు చేసే సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తానని అన్నారు. రియల్ ఎస్టేట్ సజీవంగా ఉండాలి అంటే ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంద ని ,అదేవిధంగా హౌసింగ్ బోర్డు ద్వారా నూతన కాలనీలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని అన్నారు.

ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారగోని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో ఉన్న అన్ని రకాల రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు సంస్థలు సభ్యులుగా చేరాలని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పగడాల రంగారావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల కమిటీలను ఏర్పాటు చేసి అసోసియేషన్ను బలోపేతం చేద్దామని అన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం నరసయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము రియల్ ఎస్టేట్ రంగాన్ని గుర్తిస్తూ వ్యాపారస్తులకు ఏజెంట్లకు గుర్తింపు కార్డులను ఇవ్వాలని రియల్ ఎస్టేట్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ,రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేస్తున్న పేద అసోసియేట్లకు ఆరోగ్య కార్డులు అందజేయాలని కోరారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఉండి వివిధ రంగాలలో సమాజ సేవ చేస్తున్న గ్రేటర్ ప్రాజెక్ట్స్ ఎండి సయ్యద్ ఇమామ్, కరుణాకర్లకు అసోసియేషన్ తరపున జ్ఞాపికలను అందజేసి సన్మానించారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దిరాజు, శ్రీధర్, కార్యదర్శులు లక్ష్మణరావు, బొమ్మ వెంకటేశ్వర్లు, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రహీముద్దీన్ రవీందర్ గౌడ్ , రియాజ్,కాటేపల్లి జనార్ధన్ ,సెల్ వెంకన్న, నిర్మలారెడ్డి ,సుజాత ,వనజ,, రాజిరెడ్డి, సంతోష్, కరుణాకర్, పేరం వెంకటేశ్వర యాదవ్, తివారి, వెంకటేష్ గౌడ్, జైపాల్ రెడ్డి, కాకునూరు సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిర్వహిస్తున్న కల్లు దుకాణాలను మూసివేయాలి

## - గ్రామస్తులు నగేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్, రాములు గౌడ్ - రెండు కల్లు దుకాణాలకే అనుమతులు... అక్రమంగా వెలిసిన ఐదు దుకాణాలు - చెప్పిన పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

సంగారెడ్డి మేజర్ న్యూస్ : రెండు దుకాణాలకే అనుమతులు ఉన్నప్పటికీ మరో ఐదు దుకాణాలలో కల్లు అక్రమంగా విక్రయిస్తున్నారని గ్రామస్తులు నాగేష్ గౌడ్, రాములు, ఆంజనేయులు గౌడ్ లు ఆరోపించారు. మంగళవారం మండలంలోని భానుర్ గ్రామంలో వారు మీడియాతో మాట్లాడుతు గ్రామంలో రెండు కల్లు దుకాణాలకు మాత్రమే అనుమతులు ఉన్నప్పటికీ గ్రామంలో విచ్చలవిడిగా కల్లు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వపరంగా రెండింటికే అనుమతులు ఉన్న ప్రభు గౌడ్, స్వామి గౌడ్, అనంతయ్య గౌడ్, నారాయణ గౌడ్, గంగయ్య గౌడ్ లు వెంకటేష్ గౌడ్ దగ్గర కల్లులు కొనుగోలు చేస్తూ గ్రామంలో విక్రయిస్తున్నారన్నారు. ఎన్నిసార్లు ఎక్సైజ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, అసలు మమ్ములను పట్టించుకోవడమే లేదని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. దుకాణాలను వేరొక వ్యక్తి తమ గ్రామంలో కల్లు దుకాణాలను నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతూ మా పొట్ట కొడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే అక్రమంగా నిర్వహిస్తున్న దుకాణాలను మూసివేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.



# దివంగత మాజీ కేంద్ర మంత్రి మల్లికార్జున్ గౌడ్‌కు జగదీశ్వర్ గౌడ్ ఘన నివాళులు



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : మాజీ ఉమ్మడి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు డాక్టర్.మల్లికార్జున గౌడ్ వర్ధంతి సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ నివాళులు అర్పించారు.మాజీ కేంద్ర మంత్రివర్యులు,ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు,1969 తెలంగాణ ఉద్యమ నాయకులు కీర్తిశేషులు.డాక్టర్.మల్లికార్జున్ గౌడ్ 21వ వర్ధంతిని పురస్కరించుకుని నల్లగండ్ల గ్రామంలోని వారి (బాబాయ్)సమాధి వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,శ్రీ కృష్ణ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఏసుప్రభు : కె.పి. విశాల్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మనుషులను ప్రేమించాలని, వారి తప్పులను క్షమించాలని ప్రపంచానికి బోధించిన శాంతి దూత ఏసుప్రభు అని కె.పి. విశాల్ గౌడ్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సిపిఆర్ కాలనీలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఉంద్రు విల్సన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా విశాల్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఏసుప్రభు దీవెనలు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిశుద్ధ సువార్త మందిరం కళావతి నగర్ చర్చి సభ్యులు పాస్టర్ శ్యాంబాబు, మైకేల్, సిహెచ్. రాజు, ఆనంద్, వినోద్, రాజు, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకావిష్కరణ...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :కర్నాటి రఘురాములు గౌడ్ రచన విశ్వ శాంతికి ఖురాన్ సందేశం కవిత్వాన్ని విశ్రాంత న్యాయ మూర్తి కాశీ విశ్వేశ్వర్ రావు ఆవిష్కరించారు.సుతారపు వెంకట నారాయణ సభాధ్యక్షత వహించారు.అనుముల ప్రభాకరా చారి రిటైర్డ్ టీచర్ సింగర్ కవి బీ మిద్దె సురేష్ దొంతర బోయిన దైవాదీనం పాల్గొన్నారు.కవి సమ్మేళ్ళనం నిర్వహించారు. గానసభ అధ్యక్షుడు కళా వీ ఎస్ జనార్ధన మూర్తి పాల్గొన్నారు. త్యాగరాయ గానసభలో తెలంగాణ కవుల సంఘం ఈ కార్య క్రమాన్ని నిర్వహించింది.